నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 21 , నవంబర్ 2023
16 పేజీలు



# నల్లగొండ నా దత్తతలోనే ఉంది

- కాంగ్రెస్ హయాంలో తెలంగాణ ఏలా ఉంది...ఇప్పుడు ఏలా ఉంది
- ధరణి తొలగిస్తే మళ్లీ పైరవీ, దళారీల రాజ్యమే
- బిఆర్ఎస్ పుట్టింది మీకండ్ల ముందే, తెలంగాణ కోసం
- తెలంగాణను ఆంధ్రాలో కలిపింది కాంగ్రెస్సే
- ఆటోళ్లపై ట్యాక్స్, ఫిట్‌నెస్‌లను రద్దు చేస్తాం
- కైలాసం ఆటలో పెద్ద పాము మింగుతది జాగ్రత్త

ప్రభాతవార్త నల్లగొండ: ప్రజాస్వామ్యంలో ఐదు సంవత్సరాల కొకసారి మీరు వేసే ఓటు సద్వినియోగం చేసుకుంటే మంచి జరుగుతది, దుర్వినియోగం అయితే మీరే నష్టపోతారని సీఎం కెసిఆర్ అన్నారు. నల్లగొండలో ప్రజా ఆశీర్వాధ సభ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్ధి కంచర్ల భూపాల్‌రెడ్డి అధ్యక్షతన పట్టణ కేంద్రంలోని చర్లపల్లి బైపాస్‌లో జరిగిన సభలో ముఖ్యమంత్రి కెసిఆర్ మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గం నా దత్తతలోనే ఉంది. ఇంకా అభివృద్ధి చేయాల్సింది చాలా ఉంది. రాయిని, రత్నాన్ని గుర్తుంచుకోండి అని అన్నారు. అభ్యర్ధుల గురించి వారి ఆలోచన వారి యొక్క మంచి, చెడు ఆలోచించి వారి వెనకాల ఉన్న పార్టీల గురించి ఆలోచన చేయాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ మీకండ్ల ముందే పుట్టింది.

2లో...





# కుల,మతాల పేరుతో డ్రామాలడే వారికి బుద్ధి చెప్పండి

- దరిద్రానికి నేస్తం హస్తం
- వరి ధాన్యం అత్యధికంగా పండించేది ఉమ్మడి నల్గొండ జిల్లానే
- 2014లో ఎట్ల ఉంది యాదగిరిగుట్ట, ఇప్పుడెట్ల ఉంది
- గుట్టపైకి ఆటోలను అనుమతిస్తాం
- గొంగిడి సునీతను మరోసారి ఆశీర్వదించండి

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : కులాల పేర్లు, మతాల పేర్లతో రాజకీయ డ్రామాలడే వారికి ప్రజలు ఓటుతో సరైన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. సోమవారం యాదగిరిగుట్టలో జరిగిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. 2వ పేజీలో...





- ఈనెల 22 వరకు పంపిణీ చేయాలని ఆదేశాలు
- పోలింగ్ శాతం పెంచేందుకు చర్యలు

# పోల్ చిట్టీల పంపిణీ వేగవంతం

ప్రభాతవార్త సూర్యాపేట : రాష్ట్ర శాసనసభ ఎన్నికల పోలింగ్ ఈనెల 30న జరగనున్న నేపథ్యంలో ఇంటింటి పోల్ చిట్టీల పంపిణీ వేగవంతం చేశారు. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు కావాల్సిన జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ క్రమంలో ఇంటింటికి పోల్ చిట్టీలను నాలుగైదు రోజులుగా పంపిణీ చేస్తున్నారు. ఈనెల 22 వరకు ఓటర్ స్లిప్‌ల పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అధికారులతో వెబ్‌కాన్ఫరెన్స్ నిర్వహించి సూచనలు ఇచ్చారు. పోలింగ్ రోజున వికలాంగులు, అంధులకు ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించాలని సంగతి తెలిసిందే. 2వ పేజీలో...

# ఎన్నికలు ప్రశాంతంగా,స్వేచ్ఛగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు బి.ఆర్.బాలకృష్ణన్




ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరుగనున్న ఎన్నికలు స్వేచ్ఛగా,ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని భారత ఎన్నికల సంఘం నియమించిన తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ఎన్నికల వ్యయపరిశీలకులు, రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి బి.అర్.బాలకృష్ణన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్,ఎస్.పి., జిల్లాకు కేటాయించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు,ఎన్నికల వ్యయ నమోదు బృందాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఇన్‌కంటాక్స్,వాణిజ్య పన్నుల శాఖ,ఎక్సైజ్,ఎల్.డి.యం.,ఎక్సైజ్,జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలన నోడల్ అధికారి,సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వ్యయ పరిశీలన,నమోదు ముఖ్యమైన అంశమని,సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులు, సర్వైలెన్స్ టీమ్‌లు ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., వి.ఎస్.టి., పోలీస్ బృందాలు అంకిత భావంతో పని చేయాలన్నారు. 2వ పేజీలో...

# నల్లగొండ నా దత్తతలోనే ఉంది





మొదటి పేజీ తరువాయి

ప్రజల హక్కుల కోసం పోరాడింది. 15 సంవత్సరాల పోరాటం, 10 సంవత్సరాల పరిపాలన కొనసాగించిందని పేర్కొన్నారు. 50 సంవత్సరాల కాంగ్రెస్ చరిత్రలో ఏది చక్కగా పరిపాలన జరగలేదని, భూదాన్‌పోచంపల్లిలో చేనేతల ఆకలి, చావులు నల్లగొండ బిడ్డలు హైద్రాబాద్‌లో కార్మికులుగా ఉండేవారు అని గుర్తుచేశారు. కష్టపడితే తెలంగాణ వచ్చింది. నల్లగొండ పట్టణాన్ని రూ.1400కోట్లతో అభివృద్ధి చేశాం. అంతా మీకండ్ల ముందే కనపడుతుందని పేర్కొన్నారన్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హయాంలో నల్లగొండ ఎట్లు ఉండే ఎవరు పనిచేశారన్నది గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక పెన్షన్‌లు రూ.200ల నుండి రూ.2వేలకు పెంచాము. మళ్లీ అధికారం ఇస్తే రూ.5016లు పెంచుతామన్నారు. పాత నల్లగొండ జిల్లాలో మెడికల్ కాలేజీ ఒక్కటైనా ఉండేదా అని, తెలంగాణ ఏర్పడిన తరువాత జిల్లాకు ఒక మెడికల కాలేజీ ఏర్పాటు చేశామన్నారు. కులం, మతం బేధం లేకుండా సరియైన పద్ధతిలో పరిపాలనను కొనసాగిస్తున్నామన్నారు. నల్లగొండలో బి.వెల్లెంల, ఉదయ సముద్రం ప్రాజెక్టుల కింద లక్ష ఎకరాల్లో వరిసాగు అవుతుందన్నారు. గతంలో ఈ ప్రాంతంలో ఆముదం పంట తప్ప ఏ పంట కూడా కనిపించ లేదన్నారు. రైతుబంధు ఉండాలంటే నల్లగొండలో కంచర్ల భూపాల్‌రెడ్డిని ఆశీర్వదిస్తే రైతుబంధు ఎకరాలకు రూ.16వేలు పెరుగుతుందన్నారు. ఓటు తలరాతను మారుస్తుంది, పనికిమాలిన వారికి ఓటు వేస్తే బతుకే ప్రశ్నార్ధకం అవుతుందని తెలిపారు. రైతుబంధు దండగా అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అంటున్నారు, మూడు గంటలకు కరెంట్ అని రేవంత్‌రెడ్డి అంటున్నారు, మూడు గంటల కరెంట్ రైతులకు సరిపోతుందా అని సభలో రైతులను ప్రశ్నించారు. 10హెచ్‌పి మోటార్లు పెట్టుకోవాలని రేవంత్‌రెడ్డి చెపు ్తతున్నాడు. తెలంగాణలో 30లక్షల మంది రైతులు ఉన్నారు, 30లక్షల రైతులకు మోటార్లు కొనుగోలు చేస్తే 30వేల కోట్ల ఖర్చు అవుతుందని ఈ డబ్బులు ఎవరు ఇవ్వాలని ప్రశి ్నంచారు. నల్లగొండను ఇంకా అభివృద్ధి చేస్తామన్నారు. పేదలందరికి ఇండ్లు కట్టిస్తాం, ఆర్టీసి బిడ్డలను ప్రభుత్వ ఉద్యోగులుగా చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జీ తకెళ్లపల్లి రవీందర్‌రావు, ఎంసి కోటిరెడ్డి, ఎలిమినేటి ఉమామాదవ్‌రెడ్డి, పాల్వాయి స్రవంతిరెడ్డి, చకిలం అనిల్‌కుమార్, చాడ కిషన్‌రెడ్డి, మందడి సైదిరెడ్డి, పంకజ్‌యాదవ్, నిరంజన్‌వలీ, ఎలిమినేటి సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుల,మతాల పేరుతో డ్రామాలడే వారికి బుద్ధి చెప్పండి





మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ .. కుల, మతాల పేర్లు వాడుకుని ఇక్కడ గెలిచినా వారి జుట్టు మాత్రం ఢిల్లీలోనే ఉంటుందని, ఏ పని కావాలన్న ఢిల్లీ నుండి అనుమతులు రానిదే ఇక్కడ ఏమీ చేయలేరని అన్నారు. కావున మాయమాటలకు మోసపోయి మన జుట్టు ఢిల్లీ వాళ్ళ చేతిలో పెట్టవద్దని కోరారు. బీఆర్ఎస్ పార్టీ గెలవగానే బీసీ, ఎస్సీల అసైన్డ్ భూములకు సంపూర్ణ యాజమాన్య హక్కు కల్పిస్తామని, దీంతో వారి భూములను అమ్ముకోవచ్చు, కొనుకోవచ్చు, బ్యాంకుల ద్వారా ఋణం తీసుకోవచ్చునని అన్నారు. అదేవిధంగా మహిళా శక్తిని ప్రోత్సహిస్తూ ప్రతి ఊర్లో రాణిరుద్రమ్మ, సమ్మక్క సారలమ్మల పేర్లతో మహిళా సమైఖ్య భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. వరిధాన్యం అత్యధికంగా పండించే జిల్లాలో ఉమ్మడి నల్గొండ జిల్లానే ప్రథమ స్థానంలో ఉందన్నారు. దేశానికి అన్నం పెట్టే రీతిలో తెలంగాణ ప్రభుత్వం ఎదిగిన తరుణంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం ఇస్తామని, అదేవిధంగా రైతులకు, కౌలు రైతులకు, రైతు కూలీకు కేసీఆర్ భీమా ప్రతి ఇంటికి ధీమా పథకం కింద రూ.5లక్షల భీమా కల్పిస్తామని అన్నారు. రూ.2వేల ఉన్న పెన్షన్‌ను రూ.5వేలకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. గతంలో రూ.400ల ఉన్న గ్యాస్ సిలిండర్ ధర ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం రూ.1,250 చేసిందని, అంటే అదనంగా రూ.850 పెంచిందని, ఈ పెంచిన రూ.850ను మళ్ళీ ప్రభుత్వం రాగానే ప్రభుత్వమే భరించి మీకు రూ.400లకే గ్యాస్ సిలిండర్ ఇస్తుందని అన్నారు. అదేవిధంగా మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు రూ.3వేలు ఇస్తామని అన్నారు. ఆసరా పెన్షన్‌లు సైతం పెంచుతామన్నారు.

### కరెంటు కావాలా .. కాంగ్రెస్ కావాలే

ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక్క ఛాన్స్ ఇవ్వండి .. ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ ప్రజలను అడుగుతున్నారని, ఒక్క ఛాన్స్ కాదు 11 ఛాన్స్‌లు ప్రజలు ఇచ్చారని, 55 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు ఏమీ చేసిందో చెప్పాలన్నారు. గతంలో ఊరిలో ఎవరన్న చనిపోతే దహన సంస్కారాలప్పుడు గాని, అనంతరం స్నానాలకు గాని నీళ్ళ కోసం ఒక 30 నిమిషాలు కరెంటు ఇవ్వండి అని బ్రతిమలాడిన ఘటన ప్రజలు మర్చిపోలేదన్నారు. 6 గంటలు కరెంటు ఇస్తామని గద్దెనెక్కి 3 గంటలు మాత్రమే ఇచ్చారని, అది కూడా అర్ధరాత్రి దొంగ కరెంటు ఇచ్చారని, ఎన్నో రాత్రులు రైతులు పంపుసెట్ల ఎదురుచూసిన సంఘటనలు మర్చిపోలేదన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర నేత ఒకయాన అంతపెద్ద రైతులు తెలంగాణలో లేరు, వారికి 10 హెచ్‌పీ మోటార్‌ల ద్వారా 3 గంటలు కరెంటు ఇస్తే చాలు అని మాట్లాడాడని, అసలు 10 హెచ్‌పీ మోటార్‌లు వాడే రైతులు ఉన్నారా అన్ని ప్రశ్నించారు. ఆ నాయకుడికి క్లబ్బులు, పబ్బులు తప్ప రైతుల సమస్యలను తెలియదని అన్నారు. అందుకే హస్తం దరిద్రానికి నేస్తం అని, హస్తానికి అవకాశం ఇచ్చి మళ్ళీ దరిద్రాన్ని తెచ్చుకుందామా అని వ్యాఖ్యనించారు. కాబట్టి 24 గంటలు కరెంటు బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా .. 3 గంటలు కరెంటు ఇస్తే సరిపోతుందన్న కాంగ్రెస్ ప్రభుత్వం కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు కానీ గతంలో మీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇటువంటి పథకాలు ఎందుకు తేలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

### 2014లో ఎట్ల ఉంది యాదగిరిగుట్ట, ఇప్పుడెట్ల ఉంది

2014లో ముందు యాదగిరిగుట్ట ప్రాంతం ఎలా ఉందో .. 2014 అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఎంత అభివృద్ధి చెందిందో స్థానిక ప్రజలు గమనించాలని అన్నారు. గుడిని అభివృద్ధి చేయడం వలన చుట్టుపక్కల కాటేజీలు నిర్మింపచేయడం, పలు వ్యాపార సముదాయాలు మెరుగుపడడం జరిగిందని అన్నారు. దేశవ్యాప్తంగా యాదగిరిగుట్ట దేవాలయ నిర్మాణం ప్రశంసలు పొందిందని అన్నారు. గొంగిడి సునీత మళ్ళీ గెలవగానే ఆటోలు గుట్టపైకి వెళ్ళే విధంగా అనుమతిస్తాం అన్నారు. అదేవిధంగా ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా చేసిన అభివృద్ధి గురించి గొంగిడి సునీత మాట్లాడితే మనకు సమయం సరిపోదని అంత బాగా అభివృద్ధి చేశారని అభినందించారు. ప్రజలు మరొక్కసారి కారు గుర్తుకు ఓటేసి గొంగిడి సునీతమహేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే అభివృద్ధి మరింత చేసుకుందామని ఆకాంక్షించారు. కేటీఆర్ వెంట మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, కల్లూరి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోల్ చిట్టీల పంపిణీ వేగవంతం

మొదటి పేజీ తరువాయి

సూర్యాపేట జిల్లాలోని కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల్లో 1,201 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కేంద్రాలల్లో తగిన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకున్నారు. వికలాంగులు, అంధులకు ఇబ్బందులు కలగకుండా ఆయా పోలింగ్ కేంద్రాల్లో 728 వీల్‌చైర్స్‌ను అందుబాటులో ఉంచారు. వీరికి సేవలు అందించేందుకు వాలెంటీర్లను నియమించడంతో పాటు ఆటోలను అందుబాటులో ఉంచ నున్నారు. ఓటర్లు సులువుగా పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంది. పోల్ చిట్టీల్లో సమగ్ర సమాచారాన్ని పేర్కొన్నారు. ఏ4 సైజ్‌లో పోలింగ్ స్లిప్ ఉంది. సమగ్ర సమాచారాన్ని ముద్రించి ఓటర్లకు పోల్ చిట్టీలను పంపిణీ చేస్తున్నారు. అంతేకాకుండా ఓటర్ ఫోటోతో పాటు ఎంపిక్ నెంబర్, సంరక్షకుడి పేరు, నియోజకవర్గం, రాష్ట్రం పేరును కూడా ముద్రించారు. పోల్ స్లిప్ వెనుకభాగంలో ఓటర్లు ఇంటి నుంచి పోలింగ్ కేంద్రానికి వెళ్లే మార్గం కేంద్ర ఎక్కడా ఉన్నది అనే విషయాలను గూగుల్ మ్యాప్‌తో ముద్రించారు. అనుమానం వస్తే నివృత్తి చేసుకునేందుకు బూత్‌స్థాయి అధికారి పేరు, ఫోన్‌నెంబర్ కూడా ముద్రించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా బిఎల్‌ఓలు ఇంటింటికి తిరిగి పోల్ చిట్టీలు పంపిణీ చేస్తూ పలు సూచనలు చేస్తున్నారు. పోల్ చిటీ ్టపై బిఎల్ఓ సంతకం తీసుకుని రశీదు ఇవ్వాల్సి ఉంటుంది. పోల్ చిట్టీలు ఇవ్వ డానికి ఇంటింటికి వెళ్లితే అందుబాటులో లేనివారు పోలింగ్ కేంద్రాల వద్ద చిట్టీలు తీసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈసారి ఎక్కువ శాతం పోలింగ్ జరిగేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు ఎన్నికల యంత్రాంగం ప్రత్యేక దృష్టిసారించింది. అర్హులైన వారంతా ఓటుహక్కు వినియోగించుకునేలా ఓటర్లకు చైతన్యం కల్పిస్తూ ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. 2018లో జరిగిన ఎన్నికల్లో పోలింగ్ శాతానికి ఓట్లు పోల్ అయ్యేలా ప్రత్యేక ప్రణాళికతో అధికారులు ముందుకు సాగుతున్నారు. గత ఎన్నికల్లో నాలుగు నియోజకవర్గాల్లో 88శాతం ఓట్లు పోలు అయ్యాయి. ఈసారి 100శాతం పోలింగ్ జరిగేలా అధికారులు కృషి చేస్తున్నారు. ఈవిఎం, వివిప్యాట్‌లపై అవగాహన కల్పిస్తున్నారు. బస్టాండ్‌లు, మార్కెట్‌యార్డులు, ప్రధాన కూడళ్లు, విద్యా సంస్థల్లో సాంస్కృతిక కళాజాతను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అనుకున్న సమయంలో పోల్ చిట్టీలు పంపిణీ చేసి ఏర్పాట్లు పూర్తి గావించి 100శాతం పోలింగ్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఇదిలా ఉండగా జిల్లాకు చేరుకున్న అదనపు బియులను ఈవిఎం గోదాంలల్లో పార్టీల ప్రతినిధుల సమక్షంలో సోమవారం ఎఫ్ఎల్‌సి నిర్వహణ చేపట్టినట్లు కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. ఎఫ్ఎల్‌సిని అదనపు కలెక్టర్‌లు సిహెచ్.ప్రియాంక, వెంకట్‌రెడ్డిలు కూడా పరిశీలించారు. ఆయా నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎక్కువగా ఉండటంతో అదనపు బ్యాలెట్ యూనిట్లను తెప్పించి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో 12మంది ఈసిఐఎల్ ఇంజనీర్లతో ఎఫ్ఎల్‌సి చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆయా నియోజకవర్గాలకు పంపనున్నట్లు తెలిపారు. పోలింగ్ సమయం సమీపిస్తుండటంతో ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా,స్వేచ్ఛగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

ముఖ్యంగా ఎన్నికలలో నగదు,మద్యం సరఫరా నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ఇంటెలిజెన్స్ సమాచారంతో పోలీస్, సర్వేలెన్స్ బృందాలు,ఎక్సైజ్‌శాఖ గట్టి నిఘా ఉంచాలన్నారు.చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచాలని,డబ్బు,మద్యం సరఫరాతో పాటు కానుకలు పంపిణీ పై దృష్టి సారించాలన్నారు. డబ్బు నిల్వచేసే ప్రాంతాలపై నిఘావుంచి చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు అతిక్రమించి, బ్యాంకుల ద్వారా అనుమానిత లావాదేవీ లపై ఎన్నికల వ్యయ పరిశీలకుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల వ్యయాన్ని విధిగా నమోదు చేయాలన్నారు. సంబంధిత రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలన్నారు. ఎన్నికల విధానము, విదుల ఏర్పాట్లపై వివరిస్తూ ఎన్నికల ప్రక్రియ విధానంలో ప్రభుత్వ ఉద్యోగుల విధులు చాలా ముఖ్యమైనవన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించాలన్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఎన్నికల ప్రవర్తనాన్ని నియమావళి అమలు చేయడంతో పాటు ఓటర్లను ప్రభావితం చేసే ఎలాంటి చర్యలను అయినా అడ్డుకొని తీరాలన్నారు.చీ

సాధారణ ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వ్యయ పరిశీలనకు పని చేస్తున్న ఆయా శాఖలు వారీగా ఎన్నికలలో పనితీరు తెలుసుకున్నారు.జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా నిర్వహించేలా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అన్ని చర్యలు తీసుకున్నట్లు వివరించారు.జిల్లా లో ఎన్నికల నియమావళి అమలు వచ్చిన తర్వాత పెద్ద మొత్తం లో నగదు బంగారం,వెండి, ఇతర వస్తువులను సీజ్ చేసినట్లు ఆయన వివరించారు. అంతేగాక అక్రమ మద్యం సరఫరా కు సంబందించి 1710 కేసులు నమోదు చేసినట్లు వివరించారు. డిస్టిక్ గ్రీవెన్స్ కమిటీ ద్వారా పోలీస్, ఎఫ్.ఎస్.టి.బృందాలు పట్టుకున్న నగదు, బంగారం, వెండి ఇతర వస్తువులకు సంబందించి ఇప్పటి వరకు 244 కేసులకు సంబంధించి అప్పీళ్లను పరిశీలన చేసి క్లియర్ చేసినట్లు తెలిపారు. జిల్లాలో సి.విజిల్ ద్వారా 419 ఎన్నికల ఉల్లంఘన పిర్యాదులు రాగా 320 పిర్యాదులు పరిశీలించి 100 నిమిషాలలో పరిష్కారం చేసినట్లు తెలిపారు.99 పిర్యాదులు పరిశీలించి అర్.ఓ.లు, ఏ.అర్. ఓ.లు డ్రాప్ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధులలో భాగంగా విఎస్‌టి,ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, ఎంసిసి,విఎస్‌టి, ఏటి,ఎంసిఎంసి, సోషల్ మీడియా,తదితర కమిటీలు పనిచేస్తున్నాయని వివరించారు.ఈ సమావేశంలో ఎన్నికల వ్యయపరిశీలకులు సతీష్ గురుమూర్తి, డి.ఎం.నిమ్జే సంతోష్ కుమార్‌లు, జిల్లా ఎస్పీ అపూర్వరావు తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లిలో టిడిపి శ్రేణుల సంబురాలు

గరిడేపల్లి,నవంబర్ 20 (ప్రభాతవార్త)

చంద్రబాబునాయుడుకు బెయిల్ రావడం పట్ల న్యాయవ్యవస్థపై మరింత గౌరవం పెరిగిందని తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కా ర్యదర్శి పాతకోటి లింగారెడ్డి అన్నారు. సోమవారం గరిడేపల్లిలో చంద్రబాబుకు బెయిల్ వచ్చిన సందర్భంగా టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఏతప్పు చేయని చం ద్రబాబును స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అ క్రమంగా అరె స్టు చేసి అనేక ఇబ్బ ందులకు గురిచేశారని తెలిపారు. 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో చంద్రబాబు నీతి, న్యాయం, నిబద్ధతతో వ్యవహరించారని నేటితరం నాయకులందరికి ఆయన ఆదర్శంగా నిలిచారని తెలిపారు. అలాంటి మచ్చలేని నాయకుడిపై జగన్ అక్రమ కేసులు బనాయించి జైల్లోపెట్టి వ్యవస్థలన్నింటిని తన గుప్పిట్లో పెట్టుకుని అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.నేడు న్యాయవ్యవస్థ ఇచ్చిన తీర్పు అక్రమార్కులకు చెంపపెట్టు అయ్యిందన్నారు. మొదట మిర్యాలగూడ కోదాడు ప్రధాన రహదారిపై టపా సులు పేల్చి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కీసర



నాగయ్య, నాయకులు యనమదుల రామచందర్‌రావు, మాచర్ల రవి, పాతకోటి శ్రీనివాసరెడ్డి పశ్య సీతారాంరెడ్డి, మామిడి సత్యనారాయణ, ఎర్రగొర్ల నరసింహ, బుడిగ శ్రీను, పాండు నాయక్, మామిడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన డిసిసిబి మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్

చౌటుప్పల్, నవంబర్ 20 (ప్రభాతవార్త)

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డిసిసిబి మాజీ డైరెక్టర్ పిల్లల మర్రి శ్రీనివాస్ సోమవారం ఆ పార్టీకి రాజీనామా చేస్తూ బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, ఐటి శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు తన రాజీనామా లేఖ పంపారు. గత 2014లో జిల్లా సహకార బ్యాంకు ఎన్నికల సమయంలో డిసిసిబి చైర్మన్ ఎన్నికకు తనతో పాటు జిల్లాకు చెందిన ఇతర పార్టీలకు చెందిన 12 మంది డైరెక్టర్లను బిఆర్ఎస్‌లో చేర్చుకున్నారన్నారు. ఆ సమయంలో తనకు డిసిసిబి చైర్మన్ పదవి ఇస్తామని చెప్పారు. కానీ ఇవ్వలేదన్నారు. నాటి నుంచి నేటి వరకు అనేక సార్లు తనకు అవకాశాలు ఇస్తామని చెప్పి నేటి వరకు బిసి సామాజిక వర్గానికి చెందిన తనకు అగ్ర కులాల నాయకులతో తనకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో మునుగోడులో బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే రాష్ట్ర స్థాయి కార్పోరేషన్ చైర్మన్ పదవి ఇస్తామని చెప్పారు. కానీ అది కూడా సాధ్యం కాలేదు. తనకు రాజ కీయంగా, ఆర్థికంగా, మానసికంగా దెబ్బతిస్తున్న తీరుకు తీవ్రంగా కలత చెంది పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన కేసిఆర్‌కు సమర్పించిన లేఖలో పేర్కొన్నారు. దీంతోనైనా మరో బిసికి అన్యాయం జరుగకూడదని భావిస్తున్నానన్నారు.

## చంద్రబాబు నాయుడికి బెయిల్ మంజూరు పట్ల హర్షం

సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 20 (ప్రభాతవార్త)

నీతి నిజాయితీకి మారు పేరు మాజీ ఎంపి నారా చంద్రబాబు నాయుడని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి అయిలయ్య యాదవ్ అన్నారు. అక్రమ కేసులో అరెస్టు అయిన చంద్రబాబు నాయుడికి ఏపి హైకోర్టు రెగ్యూలర్ బెయిల్ మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నారాయణపురంలో సోమవారం బాణా సంచాలు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. రాజకీయంగా బాబును ఎదుర్కోలేని వైసిపి అక్రమ కేసులు నమోదు చేయించి 53 రోజుల పాటు జైలులో పెట్టారన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టులపై దేశ విదేశాల్లో సైతం సంగీభావం లభిసందించిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఏర్పుల సుదర్శన్, మండల



ప్రధాన కార్యదర్శి అవ్వారి సబ్బారావు, నెట్టు శ్రీకాంత్, ముత్యాల విజయ్‌కుమార్, కొలను వేణుగోపాల్‌రెడ్డి, నీళ్ల జంగయ్య, వలిగొండ మాధవ్, సామ రాంరెడ్డి, కందగట్ల మురళి తదితరులున్నారు.

## జాతీయ కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన దేవరకొండ విద్యార్థులు

దేవరకొండ,20నవంబర్, (ప్రభాతవార్త):

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో దేవరకొండ పట్టణానికి చెందిన చిన్నారులు కటాస్ విభాగంలో తమ ప్రతిభను కనబరిచి స్వర్ణ పథకాలను కైవసం చేసుకున్నట్లు ఆయుష్ కరాటే కోచ్ చైతన్య సోమవారం తెలిపారు. హైదరాబాద్‌లోని మేడ్చల్ మల్కాజ్ గిరిలో జాతీయ స్థాయి కరాటే పోటీలు జి. సాయికుమార్ ఆధ్వర్యంలో నిర్వ



మాట్లాడుతూ కరాటే పోటీలలో చిన్నారులు మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు. ఇదే తరహాలో ఢిల్లి తాజ్‌మహల్‌కు సమీపంలో డిసెంబర్ 30,31 తేదీలలో జరిగే అంత ర్జాతీయ స్థాయి పోటీలలో ఇలాంటి ప్రతిభ కనబరచా లన్నారు. విద్యా ర్థులు చదువుతోపాటు ఇలాంటి అంశాలలోనూ ఆసక్తి చూపాలని కోరారు. కష్టపడితే సాధించ లేనిది లేదని, ప్రతి విషయంలో శ్రద్ధ

హించగా, ఈ పోటీల్లో దేవరకొండ పట్టణానికి చెందిన జయ సాయి కార్తీక్, శ్రీజన్, యశ్వంత్‌లు కోచ్ చైతన్య ఆధ్వర్యంలో పాల్గొన్నారు. విజేతలైన చిన్నారులకు మాస్టర్స్ ఆర్గనైజర్ సాయి కుమార్ , కేశవ్ గౌడ్, గొప్పన, విజయకుమార్, విట్టల్, మాస్టర్ల చేతుల మీదుగా ట్రోఫీ, సర్టిఫికెట్‌లను అందజేసి అభినందించారు.అనంతరం కోచ్ చైతన్యకు బెస్ట్ మాస్టర్ అవార్డు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కోచ్ చైతన్య చూపాలన్నారు. కటాస్ విభాగంలో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు. విద్యార్థులను తీర్చి దిద్దడానికి పట్టణంలోని మీనాక్షి ప్లాజా ఎక్స్ రోడ్ నందు తమ అకాడమీలో ఉదయం , సాయంత్రం శిక్షణ ఇస్తూ అనునిత్యం తమ వంతు కృషివ చేస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని , తమ పిల్లలను ఆరోగ్యవంతులుగా, ప్రతిభా వంతులుగా చేయాలని కోచ్ చైతన్య కోరారు.

## విద్యార్థులకు పుస్తకాలు బహుకరణ

జాజిరెడ్డిగూడెం 20 (ప్రభాతవార్త)

జాజిరెడ్డిగూడెం జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు అక్షర ఫౌండేషన్, అస్తిత్వ ఎన్జీవో సంయుక్త ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఫౌండర్ యాస రామ్‌కుమార్‌రెడ్డి పుస్తకాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలునాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బీబీనగర్, నవంబర్ 20 (ప్రభాతవార్త)

బీబీనగర్ మండలం పగిడిపల్లి గ్రామ సమీపంలో సుమారు 50 ఏళ్ల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి రైలుపై నుంచి పడి తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు రైల్వే కానిస్టేబుల్ జె.కృష్ణారావు తెలిపారు. సాయంత్రం రైల్వే స్టేషన్ సమీపంలో రైలు పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి రైలు నుంచి పడి తీవ్ర గాయాలకు గురి కాగా అతడిని చికిత్స నిమిత్తం 108లో భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఒంటిపై తెలుపు రంగు గీతల షర్టు, నలుపు రంగు పాయింట్ కలదని, ఎడమతలపై పుట్టుమచ్చ ఉందన్నారు. మృతుడి శవం గాంధీ ఆస్పత్రిలోని మార్చూరీలో భద్రపర్చినట్లు ఆయన తెలిపారు. పూర్తి వివరాల కోసం 9848222169, 8712568454 నెంబర్లకు ఫోన్‌లో సంప్రదించాలని ఆయన తెలిపారు.


## ఓపెన్ స్కూల్ ప్రత్యేక అవకాశం

హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 20:

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే 10వ తరగతి, ఇంటర్ ప్రవేశాల గడువును ఈనెల 27వ తేదీ వరకు పొడ గిస్తున్నట్లు హాలియా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కారణాల వల్ల మధ్యలో స్కూల్ మానేసినటువంటి వారికి ఓపెన్ స్కూల్ ఒక వరం లాంటిదని పదవ తరగతి ధరఖాస్తుకు 14 సంవత్సరాల వయస్సు ఉండి టీసీ, ఆధారు, కులం, పాస్ ఫొటోలు అలాగే ఇంటర్ ధరఖాసుతకు 15 సంవత్సరాలు నిండి ఉండడంతో పాటు పదవ తరగతి మెమో, టీసీ, కులం, ఆధార్, ఫొటోలు కావాలని ఇంటర్ ఒకే సంవతసరంలో పూర్తి చేసుకునే అవకాశం ఉందన్నారు. మిగితా వివరాలకు 9010750686 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## అలయాల్లో మాజీ సీఎల్‌పీ నేత జానా సతిమణి పూజాకార్యక్రమాలు

హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 20:



నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి గెలుపొందాలని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి సతిమణి కుందూరు సుమతి సోమవారం హాలియాలోని శివాలయంలో, వీరబ్రహ్మేంద్రస్వామి అలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా అలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి కుమారుడు జైవీర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందాలని కోరారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్,పాల్గొన్నారు.

## సామాజిక రచయితల సంఘం జిల్లా కన్వీనర్‌గా బొమ్మగోని కిరణ్ ఫిషర్

చండూరు,20నవంబర్, (ప్రభాతవార్త):

తెలంగాణ సామాజిక రచయితల సంఘం నల్లగొండ జిల్లా కన్వీనర్‌గా చండూరు మండల నెర్మట గ్రామానికి చెందిన న్యాయవాది , కవి, రచయిత బొమ్మగోని కిరణ్ ఫిషర్‌ను నియా మకం చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్‌రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేశం తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా పత్రికా రంగంలో రాణిస్తూ వివిధ పత్రికలకు సంచికలకు శీర్షికలు,వ్యాసాలు రాస్తూ



అందరి ఆధరాభిమానాలు చూరగొంటున్న కిరణ్ ప్రతిభను గుర్తించి జిల్లా కన్వీనర్‌గా నియామకం చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీష్‌రెడ్డి తెలిపారు. సమాజానికి దిక్సూచి రచయితలేనని, సామాజిక అంశాలపై రచయితలు దృష్టిపెట్టి సంచలనాత్మక అంశాలను రాసి పాఠకుల హృదయాలను దోచుకోవాలని ,సమాజ మార్పు తేవడానికి కృషి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా కిరణ్ ఫిషర్ మాట్లాడుతూ తనను జిల్లా కన్వీనర్‌గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు సతీష్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి రాజేశంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న వలసల పర్వం

<u>*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*</u>

బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతుంది. తాజాగా గులాబీ గూటికి కోదాడ మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తెప్పని శ్రీనివాస్ రావు బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం కోదాడ పట్టణంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంగయ్య అనారోగ్యంతో ఉన్నారని తెలిసి, వారిని మల్లయ్య యాదవ్ పరామర్శించారు. వెంగయ్య సేవలను, పార్టీకి ఫుల్ టైం పనిచేయాలని కోరారు. వెంగయ్య మల్లయ్య యాదవ్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఆవుల రామారావు, కౌన్సిలర్లు గుండెల సూర్యనారాయణ, జ్యోతి శ్రీనివాస్, సుశీల రాజు, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, తుమ్మలపల్లి భాస్కర్, తుపాకుల భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**-పలు పార్టీల నుండి బీఆర్ఎస్‌లో చేరికలు**

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో మాజీ కౌన్సిలర్ జమ్ముల లావణ్య ప్రసాద్, 14వ వార్డు కాంగ్రెస్ నాయకులు, లక్ష్మీపురం గ్రామానికి చెందిన పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి మునగ నరేష్



బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాటా ్డుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వారు బీజేపీకి, కాంగ్రెస్‌కి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరాలని ఉత్సాహంతో ఉన్నారన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత

<u>*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*</u>



గాలి రమేష్ నాయుడు అన్నదాన సన్నిధానంలో గత తొమ్మిదేళ్లుగా అయ్యప్ప స్వాములకు అన్నదానాలు చేయడం అభినందనీయం అని పట్టణ సిఐ రాము అన్నారు. సోమవారం పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్‌లో గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలంలో ఏర్పాట్లు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అన్నదానాలు పుణ్య కార్యాలన్నారు. ఆధ్యాత్మిక కార్య క్రమాలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. అన్నదానం చేస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు గాలి శ్రీనివాస్ నాయుడు, మాజీ వార్డు కౌన్సిలర్ సీతారాం సింగ్, యువజన నాయకులు గడ్డం సూర్యరెడ్డి, రంగా, గురుస్వామి పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

<u>*అనంతగిరి ప్రభాతవార్త:*</u>



తెలంగాణ శబరిమలగా విరజిల్లుతున్న అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప సన్నిధిలో సోమవారం నుండి 48 రోజుల పాటు భక్తులకు అందించే నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం 29వ రోజు నిర్విఘ్నం కొనసాగింది. సోమవారం దాతలుగా కోదాడ పట్టణ వాస్తవ్యులు రావెళ్ల కృష్ణారావు, వారి భర్య మాలతీ, వారి కుమార్తె సాయిశ్రీ వ్యవహరించారు. సుమారుగా 125 మంది అయ్యప్పలు స్వామి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, యరసాని రవి, పాలిక నరసింహారావు, పాలూరి సతీష్, దేగ హనుమంతు, మేకల వినయ్, కొత్తపల్లి సాయి, జంగా శ్రీను, అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## మహాపడిపూజ

<u>*నడిగూడెం, నవంబర్ 20 ప్రభాతవార్త:*</u>

మండల కేంద్రమైన నడిగూడెంలో ఈనెల 22న కాసాని వెంకన్న గురుస్వామి, దాతల ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహామండల పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. గురుస్వాములు కృష్ణయ్య, వెంకన్నలు ఈకార్యక్రమంలో పాల్గొననున్నారు. అయప్పస్వామి మండల మహాపడిపూజ కార్యక్రమంలో భాగంగా ఈనెల 22న సాయంత్ర గణపతి పూజ అనంతరం పడిపూజ ప్రారంభించనున్నారు. స్వామికి 18కలశంలతో అభిషేకాలు నిర్వహించనున్నారు. హరివరాసనం అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమం నిర్వహించనున్నారు. భజనలు చేపట ్టనున్నారు. మండలంలోని అయ య్యప్ప స్వాములు ఈ మహాపడి పూజలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రుల కావాల్సిందిగా కోరారు.

## తృటిలో తప్పిన రోడ్డు ప్రమాదం

<u>*మునగాల, ప్రభాతవార్త :*</u>



మండలపరిధిలోని తాడ్వాయి గ్రామశివారులో విజయవాడ నుండి హైద్రాబాద్ వెళ్తున్న కారు ఆకస్మాత్తుగా అదుపు తప్పి పంట పొలాల్లోకి దూసుకు వెళ్ళిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కారులో ఇద్దరు పిల్లలు, ఇద్దరు భార్యభర్త ఉన్నారు. ప్రమాదం భారీ ఎత్తున జరిగిన క్రమంలో వారికి ఎలాంటి భారీ గాయాలు కాకుండా స్వల్ప గాయాలతో బయటపడడంతో ఊపిరి పీల్చుకున్నారు.


## వానరానికి అంతిమ సంస్కారాలు

<u>*మర్రిగూడ,20నవంబర్, ప్రభాతవార్త:*</u>



ఇందుర్తి-మేటి చందాపురం గ్రామంలో మృతి చెందిన వానరానికి గ్రామస్తులు అంతిమ సంస్కారాలు నిర్వహించారు. గ్రామంలో సోమవారం ఉదయం మృతి చెందగా, గ్రామ సర్పంచ్ జంగిలి లక్ష్మిప్రసన్న రవి ఆధ్వర్యం లో అంతిమ సంస్కారాలు సాంప్రదాయం ప్రకారం నిర్వహించారు.కొన్ని సంవత్సరాల నుండి తమ గ్రామంలో ఉంటూ వయసుమీరడంతో మృతి చెందినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**కోదాడ వార్త**



## సంక్షేమ పాలన బిఆర్ఎస్‌తోనే సాధ్యం

<u>*నడిగూడెం, నవంబర్ 20 ప్రభాతవార్త:*</u>



మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టు ప్రక్కల గ్రామాల్లో సోమవారం బిఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరుతూ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిపి యాతాకుల జ్యోతిమదుబాబు మాట్లాడుతూ ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటువేసి బిఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పార్టీ మెనిఫెస్టోలో పేర్కొన్న అంశాలన్ని అధికారంలోకి రాగానే తిరిగి అమలు చేయడం ఖాయమన్నారు. ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పల్లా నర్సి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య, నాయకులు సురేష్‌ప్రసాద్, కాసాని వెంకటేశ్వర్లు, గార్లపాటి శ్రీనివాస్‌రెడ్డి, మారుతి ఉపేందర్, దున్న సుధాకర్, భువనగిరి ఉపేందర్, అనంతుల మహేష్‌గౌడ్, బొల్లం శ్రీనివాస్, గంగరాజు, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొనా న్నరు.

## అయ్యప్ప భక్తుల ఇరుముడి

<u>*నడిగూడెం, నవంబర్ 20 ప్రభాతవార్త:*</u>



మండల కేంద్రమైన నడిగూడెంలో అయ్యప్ప మాలాధారులు ఇరుముడి కట్టుకుని సోమవారం శబరిమలై బయలుదేరారు. స్థానిక శ్రీ శిరిడి సాయి బాబా మందిరంలో ప్రత్యేక పూజలు చేపట్టిన అనంతరం ఇరుముడితో అయ్యప్పసా ్వమి దర్శనం నిమిత్తం శబరిమలై వెళ్లారు. 40రోజుల పాటు కఠోర దీక్షలను ఆచరించిన అయ్యప్ప మాలాధారలు మొక్కులు తీర్చుకునేందుకు శబరిమలై వెళ్లారు. కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు ఇరుముడి కార క్రమంలో పాల్గొన్నారు.

## ఆలయాల్లో అభిషేకాలు

<u>*నడిగూడెం, నవంబర్ 20 ప్రభాతవార్త:*</u>



కార్తీక మాసంలో భాగంగా మొదటి సోమవారం కావడంతో ఆలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. మండలంలోని నడిగూడెం, రత్నావరం, సిరిపురం, వల్లాపురం, వామాపురం, శ్రీరంగాపురం తదితర గ్రామాల్లోని శ్రీకోదండ రామస్వామి, ఆంజనేయస్వామి, శివాలయాల్లో అభిషేక కార్యక్రమాలు ఘనంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అభిషేకాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులైయ్యారు. పంచామృతాలతో అభిషేకాలు చేపట్టారు. ఆలయ అర్చకులు ఎంతో నిష్ఠతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు ఉపవాస దీక్షను ఆచరించారు. తీర్థ ప్రసాద వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

# నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి

చెన్నారావుపేట, నవంబర్ 20, ప్రభాతవార్త

విద్యార్థులు నేటి శాస్త్ర సాంకేతిక రంగాల్లో నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని వరంగల్ నిట్ ప్రొఫెసర్ ఆడెపు కుమార్ అన్నారు. స్థానిక ముగ్దుంపురం జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐసిటిఈ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్(ఏటిఏఎల్) అకాడమీ అండ్ ఏఐసిటిఈ ఐడియా ల్యాబ్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు జరిగే ఆడిటివ్ మనుఫ్యాక్చరింగ్-3డి ప్రింటింగ్ టెక్నాలజీపై ఫ్యాకల్టి డెవలప్మెంట్ ప్రోగ్రాం సోమవారం ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ మాట్లాడుతూ అధ్యాపకులు కేవలం



విద్యా భోదించడంకే పరిమితం కాకూడదని నూతన ఆవిష్కారణలపై దృష్టి సాధించాలని కోరారు. మరియు ఆడిటివ్ మనుఫ్యాక్చరింగ్-3డి ప్రింటింగ్ టెక్నాలజీ అనేది ప్రస్తుతం ట్రెండింగ్ టెక్నాలజీ, వాటి యొక్క ప్రాముఖ్యతను పవర్ పాయింట్ ప్రెసెంటషన్ ద్వారా అధ్యాపకులు వివరించి ప్రాక్టికల్ సేషన్‌లో వచ్చిన సందేహాలను క్లుప్తంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొపెసర్ వి. జానకి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోనప్పుడే ఉన్నత స్థానంలో రాణిస్తారన్నారు. నూతన ఆవిష్కారణ రూపొందించడానికి ఇలాంటి కార్యక్రమం అధ్యాపకులకు ఎంతో దోహదపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం శంకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ డా. పి. శ్రీనివాస రావు, ఈసీఈ విభాగ అధిపతి ఎండి హమీద్ పాషా, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డా. ఎస్. సంధ్యారాణి, విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు వివిధ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యమేలా..!

**-పట్టి పట్టనట్లు నిర్వహిస్తున్న కార్యదర్శులు -దుర్వాసన, దోమల బెడద జ్వరాలతో అనారోగ్యం -గ్రామసమస్యలను గాలికి వదిలిన వైనం -ఈ మధ్య నెలల్లో మండల అధికారులు పర్యవేక్షణ లేకనే**



మేడారం, ప్రభాతవార్త :

ఏజెన్సీ గ్రామాల్లోని ప్రజల ఆరోగ్యం బాగుండాలని ప్రభుత్వం కోరుతుంది. కానీ మండల అధికారుల నిర్లక్ష్యం మూలంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గాలికి వదిలేస్తున్నారు. మండల అధికారుల సంగతి పక్కన పెడితే గ్రామాల్లో పనిచేస్తున్న కార్యదర్శులు అదేబాటలో నడుస్తూ వచ్చి వెళ్తున్నారు. కందకు లేని దురద కత్తి పీటకు ఎందుకు అనే చందంగా వ్యవహరిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలం పరిధిలోని పలు గ్రామాలలో రోడ్లపై చెత్తా చెదారం పడి ఉంది. తొలగించకపోవడంతో అధ్వానంగా మారాయి. అంతేకాకుండా వర్షం నీళ్ళు పోయేందుకు ఏర్పాటు చేసిన సైడ్ కాల్వల్లో నీరు తొలగించకపోవడంతో మురికి నీరంతా నిల్వ చేరి దోమల వ్యాప్తి చెందుతున్నాయి. అంతేకాకుండా దుర్వాసన రావడంతో ప్రజలు అనారోగ్యానికి గురై జ్వరాలు వస్తున్నాయి. మండల కేంద్రానికి దగ్గర గల గ్రామాల్లోనే నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తున్నారు. మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేస్తున్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మేడారంలో సైతం పారిశుద్ధ్య పనులలో జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచిందని సర్పంచ్, కార్యదర్శుల పనితీరు బాగుందని జిల్లా అధికారులే అభినందిస్తున్నారు. మండల కేంద్రానికి దూరంగా అడవిల్లో గల లింగాల, బంధాల, గ్రామపంచాయతీల్లో గ్రామాల్లో నెలకొన్న సమస్యలు సభా వేదికపైకి రాకపోవడం విడ్డూరంగా ఉందంటున్నారు. ప్రధాన రహదారి అయిన గంగారంలో సైతం నిర్లక్ష్య భావకంగా పనులు చేయడం లేదంటున్నారు. బయ్యక్కపేట, కాల్వపెల్లి ఈ గ్రామాల్లో సైతం అదే తరహాలో పట్టించుకోవడం లేదంటున్నారు. ప్రజలు నెల రోజులుగా అనారోగ్యానికి గురై జలుబులు, పడిశాలు, జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా గ్రామాల్లో నెలకొన్న పారిశుద్ధ్య పనులను మండల అభివృద్ధి అధికారి, మండల స్పెషల్ అధికారి అప్పుడప్పుడు వెళ్ళి గ్రామాలను సందర్శించేది. పనులను పర్యవేక్షించేది. ఈ మధ్యకాలంలో ఈ ఇద్దరు అధికారులు గ్రామాలను సందర్శించకపోవడంతో కార్యదర్శులు కూడా పట్టిపట్టనట్లు ఉంటున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజా ఆరోగ్యంపై అధికారులు శ్రద్ధ చూపాలని కోరుతున్నారు.

# మేడారానికి జాతీయ హోదాపై పట్టింపేది..?

**-మహాజాతర ఇంకా రెండు నెలలే ఉంది**

**-హామీని మరిచిన కేంద్ర ప్రభుత్వం**

**-నిధుల కొరత వలన నిలిచిన పనులు**

మేడారం, ప్రభాతవార్త :

మేడారానికి జాతీయ హోదాపై పట్టింపేదని సమ్మక్క సారలమ్మల పూజారులు పలు గిరిజన సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధిలో భాగంగా మేడారం మహాజాతరకు అంతర్జాతీయ స్థానంలో నిలబెడతామని కేంద్ర ప్రభుత్వం రెండు నెలల ముందే ఒక విషయాన్ని బహిర్గతం చేసింది. అందరూ ఎదురుచూసిన చందంగా తాము మాటకు కట్టుబడి ఉంటామని మేడారం మహా జాతరకు అందరు మెచ్చే విధంగా అభివృద్ధికి ప్రణాళిక రూపొందించి అందుకు కావాల్సిన నిధులను యుద్ధ ప్రాతిపదికన మంజూరు



చేస్తామని ప్రకటించి రెండు నెలలు కావస్తుంది. ఫిబ్రవరిలో నిర్వహించే మహాజాతర ఇంకా రెండు నెలలే ఉంది. ఇదిలా ఉండగా కేంద్ర ప్రభుత్వం ప్రకటనలో భాగంగా గోదావరిఖని నుండి మేడారం మీదుగా ఖమ్మం జిల్లా మణుగూరుకు రైల్వేలైన్ సైతం మంజూరు చేశారు. పనులు కూడా దగ్గర పడుతున్నాయి. ఈ క్రమంలోనే జాతీయ హోదాను కూడా ప్రసిద్ధ పుణ్యక్షేత్రానికి కల్పించి అభివృద్ధి ప్రగతి బాటలు వేస్తామని ప్రధానమంత్రి ఆదేశాల మేరకే కేంద్ర ప్రభుత్వం వెల్లడించారు. అయినప్పటికి ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా మాటను మరిచిపోయారని గిరిజన సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. నిధుల కొరత మూలంగా మేడారం అభివృద్ధి వెనుకబడి పోతుందంటున్నారు. ముసలి కన్నీరు కార్చకుండా జాతీయ హోదాను కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

# వడ్డెర్లను ఆదుకునే పార్టీకే మా మద్దతు

తాడ్వాయి ప్రభాతవార్త :

కటాపూర్ గ్రామం తెలంగాణ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో చెల్లా రమేష్, ఒర్సు రామారావు అధ్యక్షతన మీటింగ్ ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిధిగా వడ్డెర సంఘం రాష్ట్ర జేపీసీ కన్వీనర్ తురక వీరబాబు మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో 30 లక్షల మంది వడ్డెర్లు ఉన్న వారిని ఓట్ల వరకే ఉపయోగించుకొని ఎటువంటి ప్రభుత్వ పథకాలకు నోచుకోని కులం అంటే అది వడ్డెర కులం అన్నారు. డీఎన్టిలో ఉన్న వడ్డేరులను బీసీలో చేర్చారు. కావున దీన్ని సవరించి ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఏ రాజకీయ పార్టీ అయితే మాకు మద్దతిస్తుందో ఆ పార్టీకి మా మద్దతు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆలకుంట రమేష్, మండల అధ్యక్షులు గండికోట



నారాయణ, మండల ఉపాధ్యక్షులు ఓర్సు రామారావు, చల్లా రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు బత్తుల ఏడుకొండలు, కుల పెద్దలు ఓర్స్ ఎల్లయ్య, తురక సత్యం, చల్ల నరసయ్య, ఉపతల వెంకన్న, తురక వీరన్న, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

త్రిపురారం,20నవంబర్, ప్రభాతవార్త:



మండలంలోని బెజ్జికల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త కోట వీరయ్య, సోమవారం అనారోగ్యంతో మృతి చెందడంతో ఏఎంసి ఛైర్మన్ మర్ల చంద్రారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మృతదేహంపై పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన వెంట బాబాసాయిపేట సర్పంచ్ కలగాని శ్రవణ్, మాజి సర్పంచ్ ఇంజం రాంరెడ్డి, బండారు ప్రసాద్, ఇండ్ల నాగరాజు, ఎల్లేశ, రాజు , నరేందర్, రమేష్ తదితరులు ఉన్నారు.

# హైదరాబాదులో జరిగే టీఎస్ ఎస్పీడీసీఎల్, సిపిటిఐ ట్రైనింగ్‌కు వెళ్ళిన విద్యుత్ కార్మికులు

రాజాపేట ప్రభాతవార్త:



హైదరాబాదులో ఎర్రగడ్డలో జరిగే టీఎస్ ఎస్పీడీసీఎల్, సిపిటిఐ రెండు రోజులు ట్రైనింగ్‌కు సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా నుండి ఐఎన్‌టియుసి 327, భువనగిరి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఇంజ మహేష్, భోనగిరి బీసీ అసోసియేషన్ నాయకులు, కోల కమలాకర్ గౌడ్ వెళ్లారు.

# గడ్డి మందు తాగి మహిళ మృతి

ఖానాపురం, నవంబర్ 20, ప్రభాతవార్త

కుమారుడు ప్రేమ వివాహం చేసుకోవడంతో మనస్థాపానికి గురైన మహిళా గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కీర్యతండాలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన భూక్య నర్సమ్మ(45) ఈమె కుమారుడు ఇటీవల కాలంలో కుటుంబ సభ్యుల మాటను తిరస్కరించి ప్రేమ వివాహం చేసుకోవడంతో ఆనాటి నుండి మనస్థాపానికి గురై మధ్యానికి బానిసై మధ్య మత్తులో ఈనెల 11వ తేదిన ఇంట్లో ఎవరు లేని సమయంలో గడ్డిమందు తాగి ఆమె కుమారుని వద్దకు వెళ్లి గడ్డి మందు తాగానని చెప్పడంతో కుటుంబ సభ్యులు నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా తన ఆరోగ్య పరిస్థితి విషమించిందని చెప్పడంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరళించి చికిత్స అందిస్తుండగా సోమవారం మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలి భర్త భూక్య ఈర్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మాధవ్ తెలిపారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

కాటారం, నవంబర్ 20, ప్రభాతవార్త

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్ధతు ధరను పొందాలని పిఏసిఎస్ సిఈఓ ఎడ్ల సతీష్ అన్నారు. కాటారం మండలంలోని జాదరావుపేట గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిఈఓ ఎడ్ల సతీష్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో రైతులు పోచయ్య, గట్టయ్య, రవి, భాస్కర్, పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఈ నెల 23,24,25 తేదీలలో పోలింగ్ సిబ్బందికి రెండో విడత శిక్షణ



**భువనగిరి, ప్రభాతవార్త :**
ఈ నెల 23,24,25 తేదీలలో పోలింగ్ సిబ్బందికి రెండవ విడత శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అదికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్‌లు, అసిస్టెంట్ పీసైడింగ్ ఆఫీసర్‌లు, పోలింగ్ ఆఫీసర్లకు భువనగిరి నియోజకవర్గం సంబంధించి వెన్నెల కాలేజీలో, ఆలేరు నియోజకవర్గం సంబంధించి రాయగిరిలోని విద్యాజ్యోతి హై స్కూల్‌లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడుతాయని ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. భువనగిరి నియోజకవర్గంకు సంబంధించి 1,239 మందికి, ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి 1,512 మంది పోలింగ్ అధికారులకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది శిక్షణా కేంద్రాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.




## గాధరి కిషోర్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ ప్రచారం

**మోత్కూర్ ప్రభాతవార్త:**
మోత్కూర్ మండలం పనకబండ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు ఏ విధంగా చేరుతున్నవి అని తెలుసుకొని, బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో గురించి క్షుణ్ణంగా వివరించి నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలపై గడపగడపకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేసిన పనులు తెలియజేస్తూ మూడవసారి కారు గుర్తుకు ఓటు వేసి కిషోర్‌ను మూడవ సారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు లోతుకుంట స్వామి, సర్పంచ్ బత్తిని తిరుమలేష్, సింగల్ విండో డైరెక్టర్ కారపోతుల ముత్యాలు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి బోటిక ధనంజయ్, బిఆర్ఎస్‌వి మండల కార్యదర్శి పొన్నెబోయిన మచ్చగిరి, బత్తిని మహేష్, పైళ్ల బుచ్చయ్య, ముక్కామల అంజయ్య, పొన్నెబోయిన నరసయ్య, నల్లబోగుల సతీష్, పైళ్ల రమేష్, వల్లందాస్ సత్తయ్య, బత్తిని ప్రభాకర్, పైళ్ల సతీష్, బత్తిని అంజయ్య, లోతుకుంట అజయ్, లోతుకుంట మచ్చగిరి, లోతకుంట అనిల్, లోతుకుంట నరేందర్, వడ్డేపల్లి యాదగిరి, బట్టు నవీన్, బత్తిని మురలి, లోతుకుంట యాదగిరి, ఓర్సు నరేష్, బత్తిని సతీష్, ఏండి దస్తగిరి, బోటిక సురేష్, లోతుకుంట లచ్చయ్య, వడ్డేపల్లి పరశురాములు, గంధమాల కిష్టయ్య, మరుపాక శేఖర్, నల్లబోగుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ రోడ్ షోలో ప్రసంగిస్తుండగా ఎన్ఎస్‌యూఐ ప్లకార్డులతో నిరసన

**-పోలీసుల జోక్యం**




**వలిగొండ, ప్రభాతవార్త :**
తెలంగాణ ఎన్నికల్లో భాగంగా సోమవారం నిర్వహించిన రోడ్ షోలో కేటీఆర్ ప్రసంగిస్తుండగా ఎన్ఎస్‌యూఐ నాయకులు కేజీ టూ పీజీ ఉచిత విద్య ఎక్కడ, ఇంటికో ఉద్యోగం, డిగ్రీ కళాశాల ఎక్కడ అని నినాదాలు చేయడంతో కేసిఆర్ అసభ్య పదజాలంతో దూశించగా ఎన్ఎస్‌యూఐ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని రూమ్‌లో బంధించారు. దీంతో కేటీఆర్ వెళ్ళిన వెంటనే పోలీసులకు, కాంగ్రెస్ శ్రేణులకు వాగ్వివాదం చోటుచేసుకుంది. అదేవిధంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు ఒకరినొకరు దూశించుకుని గందరగోళం సృష్టించారు. పోలీసుల జులుం నశించాలని, పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తలను నినాదాలు చేశారు. అదుపులోకి తీసుకున్న ఎన్ఎస్‌యూఐ నాయకులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దీంతో బంధించిన వారిని పోలీసులు విడుదల చేశారు. మొత్తం మీద కేటీఆర్ రోడ్ షో వలిగొండలో గందరగోళనం నెలకొల్పినట్లు అయ్యింది.

## నిరంతరం ప్రజల కోసం ఆలోచించే వ్యక్తి గాదరి కిషోర్ కుమార్



**మోత్కూర్ ప్రభాతవార్త:**
నియోజకవర్గ ప్రజల కోసం ఆలోచించి ప్రజల మధ్య ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించి వ్యక్తి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు దెబ్బెట్టి శైలజ కోరారు. సోమవారం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించి అనంతరం ప్రసంగించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్న జరిగిన అభివృద్ధి కాకుండా జరగబోయే అభివృద్ధి కోసం మూడోసారి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. మోత్కూర్ మున్సిపాలిటీ తీర్చిదిద్దడమే కాకుండా తుంగతుర్తి నియోజకవర్గ దళితులందరికీ దళిత బంధు ఇప్పిస్తానని కేసీఆర్ మాటిచ్చారని, దళితులందరూ కేసీఆర్ పక్షాన నిలవాలని, కొంతమంది కులాల చిచ్చు పెడుతూ ప్రాంతీయ వాదం చిచ్చు పెడుతూ పార్టీలు మారి ప్రజల ముందకు వస్తున్న వారిని నమ్మవద్దని వారు కోరారు. కాంగ్రెస్‌ని గెలిపిస్తే కొమ్ములాటలు అభివృద్ధికి నిరోధకాలుగా మారుతారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, మార్టిన్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేశు, మాజీ సర్పంచ్ బబయలు పిచ్చయ్య, భయ్యని రాజు, కూరెళ్ల పరమేశం, బిఆర్ఎస్ యువజన జిల్లా నాయకులు కందుల విక్రాంత్, మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు ఇంద్రజ్యోతి, అనిత, ఉష, మంగ, పుష్ప, నవ్య పాల్గొన్నారు.

## 22న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**మోటకొండూర్, నవంబర్ 20, ప్రభాతవార్త :**
మోటకొండూర్ మండలం కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వీరస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఈ సమావేశానికి మండలంలోని వివిధ శాఖల అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని తెలిపారు.

## కేటీఆర్ రోడ్ షోకు భారీగా బయలుదేరిన నాయకులు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**
యాదగిరిగుట్టలో కేటీఆర్ రోడ్ షో సందర్భంగా తుర్కపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, సర్పంచులు పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, సోక్కుల మోహన్ రెడ్డి, కల్లూరి ప్రభాకర్ రెడ్డి, వెన్నకూచి రామ్మోహన్ శర్మ, నాగారం మహేందర్, ఇమ్మడి మల్లప్ప, రామావత్ మంజుల మహేందర్ నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్లు, ఏఎంసి డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భాస్కర్‌రావు హయాంలోనే సమగ్రాభివృద్ధి

**-మౌలాలి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం**

**మాడ్గులపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులతో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు నేతృత్వంలో మిర్యాలగూడ నియోజకవర్గం సమగ్రాభివృద్ధి జరిగిందని మాడ్గులపల్లి మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండలాధ్యక్షుడు షేక్ మౌలాలి అన్నారు. సోమవారం మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో మిరా ్యలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గెలుపుకోసం మైనార్టీలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలోని సబ్బండ వర్గాలందరికి గులాబీరంగు జెండా అండగా ఉంటుందని ఈనెల 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటువేసి మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుకు ముఖ్యమంత్రిగా కెసిఆర్‌కు మూడవసారి ఆశీర్వదించి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార ్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు షేక్ ఖాసీం, షేక్ ఇమామ్‌అలీ, షేక్ సుబాహాని, షేక్ జాని, షేక్ సలీం, షేక్ జరీనాబేగం, ఖాసీంబీ, ఖాదర్‌బీ, జాన్‌బీ, ఉస్సేన్‌బీ, అబ్జాల్ తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల అధికారులు

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**
ఎన్నికల అధికారులు సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు క్రిటికల్ పోలింగ్ కేంద్రాలైన పల్లెర్ల, తుక్కపురం, టిరాపాక, పారుపల్లి, పల్లెపహాడ్, కొరటికల్, ఆత్మకూరు గ్రామాల పోలింగ్ కేంద్రాలలో కరెంట్, రాంపులు, మంచినీటి వసతి, మరుగుదొడ్డి వసతులు గురించి పరిశీలన చేశారు. వారి వారి పోలింగ్ కేంద్రాలలో ఎంతమంది ఓటర్లు షీ, పురుష ఓటర్ల వివరాములు, ఓటర్ల స్లిప్పులు పంపిణీ విషయమై అందరూ బిఎల్‌ఓలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల పరిశీలన చేసిన జనరల్ అబజర్వార్ సీఎన్ మహేశ్వరన్ తదుపరి సంతృప్తి చెందారు. వీరి వెంట ఎంపీడీఓ ఎండి.నిరంజన్, ఆర్ఐ చిప్పలపల్లి యాదగిరి, విజయసింహా రెడ్డి, ఆయా గ్రామాల కార్యదర్శులు, బిఎల్‌ఓలు నరేష్, హసీనా బేగం, శ్రీనివాస్, లక్ష్మి, కవిత, మాధవి, హేమలత శ్రీనివాసు, విజయ, మంజుల, నరేందర్ రెడ్డి, లక్ష్మీకళ, రాజు, వాని, ధనలోక్ష్మి, సరితా, గోవర్ధన్ రెడ్డి, సాయిలు జనరంజన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్ది గెలుపే పాఖాల రైతన్నల లక్ష్యం

**-అభివృద్ధి చేసే నాయకుడికే పట్టం కడుతాం**

**-ఎన్నిల ప్రచారంలో పెద్ది స్వప్న**

**ఖానాపురం, నవంబర్ 20, ప్రభాతవార్త**

ఈ 60 సంవత్సరాలలో ఏ నాయకుడు చేయలేని పని పాఖాలకు గోదావరి జలాలు తీసుకొచ్చిన పెద్ది సుదర్శన్‌రెడ్డికే పట్టం కడుదామని పెద్ది గెలుపే లక్ష్యంగా పాఖాల ఆయకట్టు రైతులందరు పనిచేస్తున్నారని జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్నసుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంతో పాటు కొత్తూరు, రంగాపురం, బుదరావుపేట, ధర్మారావుపేట, మంగళవారిపేట, అశోక్‌నగర్ గ్రామాలలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ది స్వప్న మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నాయకుడికే అండగా ఉండాలని అలాంటి నాయకుడినే మల్లి గెలిపించుకోవాలని అన్నారు. నర్సంపేట రైతన్నలకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొస్తున్నాడని అలాంటి పెద్దన్నకి మీ అందరి మద్దతు కావాలని కోరారు. అహర్నిషలు నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసమే తపన పడుతున్నారని అలాంటి వ్యక్తి గెలుపు కోసం మనమందరం కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. బిఆర్ఎస్ మేనిఫేస్టోలో ఉన్న



సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, వల్లెపు శ్రీను, వడ్డె వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జెర్రిపోతుల వెంకటేశ్వర్లుతో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, ఎంపిటిసిలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బాలల హక్కులను కాపాడడానికి సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలి




**నర్సంపేట, నవంబర్ 20, ప్రభాతవార్త**

బాలల హక్కులను కాపాడడానికి సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ అన్నారు. సోమవారం నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్వయం కృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ సహకారంతో ప్రపంచ బాలల హక్కుల పరిరక్షణ దినోత్సవం, నవంబర్ 23 సందర్భంగా బాలికలకు అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి,కాంతారావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచ బాలల హక్కులను కాపాడడానికి సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలలు ప్రధానంగా 4 హక్కులను కలిగి ఉంటారని అవి జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యం(పాల్గొనే) హక్కు అని బాలల హక్కుల గురించి వివరించారు. బాలల హక్కులను ఎక్కడ ఏ మాత్రం భంగం కలిగినా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి ఉచిత కాల్ ద్వారా సమాచారం అందించి సహాయం తీసుకొని బాలల హక్కులను రక్షణ పొంద వచ్చునని తెలియజేశారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల సమాఖ్య అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, ఉపాధ్యాయ సిబ్బంది నరేందర్, రాధిక, వాణి, సుజాత, పద్మ, మరియు బాలికలు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశాను మరొకసారి అవకాశమివ్వండి

**- ప్రజలకు అందుబాటులో ఉంటాను**

**- కరోనా సమయంలో మీ వెంటే ఉన్నాను**

**- ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు వేయించ**

***దుగ్గొండి, నవంబర్ 20, ప్రభాతవార్త***

నర్సంపేట నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాను మరొకసారి అవకాశం ఇవ్వండని నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలో రెండోవిడుత ఎన్నికల ప్రచారం సోమవారం చేపట్టారు. అడవిరంగాపురం, గోబ్రియాతండా, రాజ్యతండా, మదిరె, చాపలబండ, మందపల్లి, పీజీతండా, గిర్నిబావి, వెంకటాపురం, బిక్కాజిపల్లి పోనకల్, నాచినపల్లి, గ్రామాల మీదుగా ప్రచారం కొనసాగింది. ముందుగా గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దికి మంగళ హారతులు, బతుకమ్మలు, కోలాటాలు, బోనాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా దేవాలయంలోకి వెళ్లి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల కంటే బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రగతి సాధించిందన్నారు. సంక్షేమాభివృద్ధి పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయన్నారు. కరోనా వైరస్‌లో ఐసోలేషన్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలు అందించానన్నారు. గ్రామాల్లో, తండాల్లో సీసీ, బీటీ ఒడ్లు వేయించానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ మూడోసారి అధికారంలోకి వచ్చేవిధంగా చేయాలన్నారు. నియోజకవర్గ ప్రజలు మరొకసారి ఆశీర్వదించి పెద్దిని అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రజలకు అందరు హామీలిచ్చారు. ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. ప్రజలను ప్రేమతో చూసి ఆదరించానన్నారు. రైతులు వడగండ్ల వానతో దెబ్బతిన్న పంటలను స్వయంగా ముఖ్యమంత్రి కేసిఆర్ పర్యటించి బాధితులను హక్కున చేర్చుకొని ఆదుకు



న్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, సర్పంచ్, పొన్నం రమాదేవి విజేందర్‌రెడ్డి, ఎంపిటిసి పిండి కుమారస్వామి, తోకల నర్సింహారెడ్డి, సింగతి కార్తిక్, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, ఆరె జైపాల్‌రెడ్డి, సింగతి రాజన్న, తోటకూరి రాజు, ఎలకంటి కుమారస్వామి, కూస రమేష్, కామిశెట్టి ప్రశాంత్, మొగ్గం మహేందర్, జంగ రాజిరెడ్డి, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, ఎన్ఆర్ఐ శాన బోయిన రాజ్‌కుమార్, మహేందర్, రాంబాబు, వలుస రాంమూర్తి, కృష్ణ పాల్గొన్నారు.

# గడపగడపకు ప్రచారం నిర్వహించిన 10వ వార్డు కౌన్సిలర్

**నర్సంపేట, నవంబర్ 20, ప్రభాతావర్త**

అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ రాష్ట్రంలో కేసీఆర్ అయితే నర్సంపేటలో పెద్ది సుదర్శన్ రెడ్డి మాత్రమే అని గడపగడపకు ప్రచారం 10వ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం ఇస్తే ఇంత అభివృద్ధిని నర్సంపేటకు చేయించినటువంటి పెద్ది సుదర్శన్ రెడ్డి మరొకసారి లబ్ధి చేకూరిన ప్రతి ఒక్కరు ఆయనకు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసిన ఎడల ఆయన ఇంకెంత అభివృద్ధి చేస్తారో ప్రజలు ఊహించగలరని వార్డులోని ప్రజలకు తెలియజేశారు. నర్సంపేటలో పార్టీలకు అతీతంగా తన మన అని భేదాలు లేకుండా అభివృద్ధి పథకాల ద్వారా ప్రతి ఒక్కరిని హక్కును చేర్చుకున్న గొప్ప నాయకుడు మన పెద్ది సుదర్శన్ రెడ్డి అని అన్నారు. అటువంటి నాయకుడిని ఆశీర్వదించాలని కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో అసెంబ్లీ పంపుదాం అని ప్రచారంలో దూపుకు పోతున్న 10వ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ గులాబీ దళం. ఈ కార్యక్రమంలో దండు భాగ్య, కొత్తగట్టు శివ, కొత్తగట్టు కుమార్, లావణ్య, ఇప్ప పద్మ, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఎదురబోయిన రామస్వామి, మామిడాల



భిక్షపతి, పస్తం ఎల్లస్వామి, కృష్ణ, శెర్ల శ్రీనివాస్, దోనాల రవి, వల్లాల జనార్ధన్, నాగిశెట్టి ప్రవీణ్, గ్యార శ్రీకాంత్, పస్తం హనుమంతు, పస్తం రాము, నాదం సాంబయ్య, అవుల శ్రీకాంత్, మద్దెల రాజు, శీలం శ్రీను, చల్ల నారాయణ, సాంబయ్య, లక్ష్మినారాయణ పాల్గొన్నారు

# బాధితుడికి ఎమ్మెల్యే పెద్ది పరామర్శ

**చెన్నారావుపేట, నవంబర్ 20, ప్రభాతవార్త**



మండల కేంద్రం చెన్నారావుపేట బాధితున్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం రాత్రి పరామర్శించారు. గ్రామానికి చెందిన మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా డైరెక్టర్, మండల అధ్యక్షులు చింత కాయల నరేందర్ ముదిరాజ్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా పెద్ది బాధితుని ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుని వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యం మెరుగు పడేవరకు విశ్రాంతి తీసుకోవాలని, తాను అండగా ఉంటానని బాధితుడికి ధైర్యం చెప్పారు. ఈ పరామర్శలో ఎమ్మెల్యే అభ్యర్థి వెంట సర్పంచ్ కుండె మల్లయ్య, జెడ్పి కో ఆప్షన్ సభ్యులు ఎండి రఫీ, మాజీ జెడ్పిటీసీ జున్నుతుల రాంరెడ్డి, నాయకులు కందకట్ల సాంబయ్య, వరంగంటి సంతోష్, హంస మహేందర్, ఐల్ రెడ్డి, రాజు తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్త: ఎస్ఐ చరణ్

**నర్సంపేట, నవంబర్ 20, ప్రభాతవార్త**



సైబర్ నేరగాళ్లు సెల్‌ఫోన్లలో నగదు దోచుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారని అలాంటి వారితో సెల్‌ఫోన్ యూజర్లు జాగ్రత్తగా ఉండాలని స్థానిక ఎస్ఐ చరణ్ తెలిపారు. సైబర్ నేరగాళ్లు బిట్‌కైన్‌లో మీరు ఇన్వెస్ట్‌మెంట్ చేస్తే రెండింతలు లాభం వస్తుందని నమ్మపలికి మనచేత ఆ లింకులు ఓపెన్ చేసి డబ్బులు పంపమని అడుగుతారని అలాంటి మెసేజ్‌లు పట్టించు కోవద్దన్నారు. అదేవిధంగా మొదట వాట్సప్ నెంబర్‌లో మగ్ చేయమని చెప్పి పలు నెంబర్లు పంపి వాటికి కొంత డబ్బులు పంపితే రెట్టింపు లాభం వస్తుందని నమ్మబలికిస్తారన్నారు. ఇలా పలువురు మోసపోతు న్నారు కాబట్టి సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

# 5వ రోజు కొనసాగుతున్న మహా అన్నదానం

**నర్సంపేట, నవంబర్ 20, ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణం యందు సోమవారం శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజ మహా అన్నదానం 5వ రోజు కొనసాగిస్తూ దాతలుగా పల్లెపాటి వివేక్ ప్రీతి, అద్రిత్, దుగ్యాల దేదేందర్ రావు, రూప, ప్రతీక్, అంజలి, అన్వాయ్‌లు దాతలుగా ఉండగా ఆలయం నుండి నూతన వస్త్రాలు స్వీకరించి స్వామివారికి అభిషేకాలతో నైవేద్యం ప్రసాద రూపాన సమర్పిస్తూ మాలధర స్వాములకు భక్తులకు అన్నదానంలో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరామం ఈశ్వరయ్య, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మినారాయణ, పుల్లూరి స్వామి గౌడ్, కాట రాఘు, కొల్లూరి లక్ష్మినారాయణ, పూల శ్రీధర్, ఆలయ గుమస్తా దేశి రాము, మాలదర స్వాములు 450, భక్తులు 500 పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్ నూతన అధ్యక్షుడుగా ఇరిగి దుర్గాప్రసాద్

చండూరు,20నవంబర్, ప్రభాతవార్త:



చండూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఎమ్మార్పిఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొనగా, వారు ఎమ్మార్పిఎస్ నూతన అధ్యక్షుడిగా ఇరిగి దుర్గాప్రసాద్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఆకారపు యేసు (కస్తాల) ప్రధాన కార్యదర్శిగా గంటికంపు అశోక్, ఉపాధ్యక్షులుగా నారపాక శేఖర్ కుమార్, కురుపాటి యాదాద్రి , కార్యదర్శి సాయికుమార్‌లను ఎన్నుకున్నారు.

## పోలింగ్ బూతుల ఏర్పాటు

డిండి, నవంబర్ 20, ప్రభాతవార్త



డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 140, 141, 142 పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు. ప్రైమరీ స్కూల్‌నందు 143 పోలింగ్ బూత్‌ని ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు సరిత, లావణ్య,చంద్రకళ, సత్యవాణి, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

బీబీనగర్, నవంబర్ 20 ప్రభాతవార్త



బీబీనగర్‌కు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకయులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నియోజవకర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం టి.పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గూడూరు సర్పంచు గడ్డం బాల్‌రెడ్డి, మాజీ ఎంపిపి ఈసారపు అచ్చయ్యగౌడ్, కాటెపల్లి గోపాల్‌రెడ్డి, నాయకులు యర్కల రమేష్‌గౌడ్‌తో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు.



## టూరిస్టుల మాటలు నమ్మవద్దు :ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య





మునగాల, ప్రభాతవార్త :

టూరిస్టుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గణపారం, తిమ్మారెడ్డిగూడెం, కొక్కొరేణి, ముకుందాపురం, ఆత్మావుల, నర్సింహాపురం, కోదండరాంపురం, గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేపట్టిన బీఆర్ఎస్ పార్టీకి మరోమారు ఆశీర్వాదించాలని ఆయన కోరారు. ఎలక్షన్ టైంలో వచ్చే టటువంటి కాంగ్రెస్ టూరిస్టుల మాయ మాటలకు మోసపోవద్దన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజా యోగక్షేమాలు చూసుకుంటూ అందుబాటులో తనను ఆశీర్వ దించాలన్నారు. ఆలోచనతో ఓట్లు వేయాలన్నారు. కాంగ్రెస్ నాయకులు పదవి లేదంటే బతుకు లేదన్న విధంగా వ్యవహరిస్తూ నాయకులను కొనుకుంటూ కండువాలు కప్పుతున్నారని అన్నారు. దీనిని ప్రజలు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివృద్ధి చేశామని ప్రజలు చూస్తున్నారని, దానిని గుర్తించడంతో పాటు పార్టీలకు అతీతంగా బీఆర్ఎస్ పార్టీకి మరోమారు అధికారంలోకి వచ్చే విధంగా ప్రజలు ఆశీర్వదిస్తేనే ప్రజలకు తిరిగి అభివృద్ధి జరిగే అవకాశం ఉంటుందన్నారు. అన్ని రంగాల అభివృద్ధికి బీఆర్ఎస్‌తోనే సాధ్యమవు తుందన్నారు. నియోజకవర్గంలో ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసినట్లు అయితే నియోజకవర్గాన్ని గెలిపించాలన్నారు. బావి తరాలంటే తిరిగి అధికారంలోకి కేసీఆర్ రావాల్సిన అవసరం ఉందన్నారు. తొలుత మండల పరిధిలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌కు ఘనంగా స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ హనుమంతరెడ్డి శశిధర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్‌కుమార్, కట్టా సతీష్, మండలపార్టీ అధ్యక్షుడు పొగరు రమేష్, మండల పరిధిలోని పలు సర్పంచ్‌లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంఓల రామనామ భజ

రాజాపేట ప్రభాతవార్త:

భక్తి భావంతో సాంప్రదాయంగా శ్రీరామ శ్రీకృష్ణ నామ జప యజ్ఞం సోమవారం రాజాపేటలోని ఉత్సాహంగా సాగింది. రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో రాత్రి శతకోటి హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం సందర్భంగా శ్రీరామ శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. 7 గంటలకు ప్రారంభం అయిన ఈ కార్యక్రమం గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బోజు రాధమ్మ, బల్ల దామోదర్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బిర్రు సుదర్శన్, నమిల బాలకిషన్, నాల్ల శేఖర్, ఆడెపు శేఖర్, బెజుగం శేఖర్, కూనూరు బిక్షపతి, మఠంల రమేశ్వర్ దాస్, ఆనందం, నంగునూరు రాజు, ఉప్పల రమేష్, రావి శంకర్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు



మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్థప్రసాదాలను అందజేశారు. ప్రసాద ధాత మంచాల భద్రయ్య కవిత దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు భజనలో పాల్గొన్నారు. కార్తీక మాసం సందర్భంగా మహిళలు ఉసిరి చెట్టు వద్ద దీపాలు వెలిగించారు. దీపాల మెటీరియల్‌ను నాళ్ల శేఖర్ పద్మ దంపతులు అందజేశారు.

## 23న ఏకాదశ ఏకాదశి మహా యజ్ఞం

కట్టంగూర్,నవంబర్ 20, ప్రభాతవార్త

లోక కళ్యాణం కోసం స్థానిక శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో సంకల్పించిన వార్షిక శ్రీఏకాదశి లక్ష్మీనారాయణ స్వామి వారికి మహాయజ్ఞం కార్యక్రమంలో భాగంగా కార్తీకశుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 23 గురువారం ఏకాదశ(11వ) శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారి ఏకాదశి మహాయజ్ఞం నిర్వహించనున్నట్లు ఆలయపూజారి రామడుగు శ్రీనివాసశర్మ తెలిపారు.కార్తీకమాసంలో శుద్ధ ఏకాదశి పర్వదినం రోజున లక్ష్మీనారాయణ స్వామివారి యజ్ఞం చేస్తే పరమ పుణ్యఫలం ప్రాప్తిస్తుందన్నారు.ఉదయం 9 గంటలకు యాగం ప్రారంభం అవుతుందని తెలిపారు. యాగం మీద కూర్చునేందుకు ఆసక్తిగల భక్తులు తనను సంప్రదించాలని కోరారు.

### 24న తులసీ దామోదర కల్యాణం...

కార్తీక ద్వాదశి (చిలుకుద్వాదశి) పర్వదినం సందర్భంగా 24 తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు ఆలయంలో శ్రీ తులసీ దామోదర కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కళ్యాణ క్రతువుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కళ్యాణం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి తెలిపారు.

## ఘనంగా తొలికార్తీక సోమవారపు పూజలు

కట్టంగూర్,నవంబర్ 20, ప్రభాతవార్త

తొలి కార్తీక సోమవారం సందర్భంగా సోమవారం మండలకేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు శ్రీరామడుగు శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం రుద్రాభిషేకం, పంచామృతాభిషేకంతోపాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామివారిని సేవించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు, భక్తులు కడవేరు కృష్ణవేణి, బండారు నాగమ్మ, కడవేరు పూలమ్మ, కొత్త శోభ,శ్రీరామ సంధ్య, గుండు స్వరూప, సుంకరబోయిన యాదమ్మ, దోరెపల్లి పద్మ, చెవుగోని వెంకటమ్మ, బండారు అరుణ్, రెడ్డిపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.



# కేటిఆర్ రోడ్‌షోకు అపూర్వ స్పందన...జన సంద్రమైన మిర్యాలగూడ







పుల్ జోష్‌లో..బిఆర్ఎస్ శ్రేణులు

**భాస్కర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించండి: కేటిఆర్**

**మిర్యాలగూడ, నవంబర్ 20 ప్రభాతవార్త**

మిర్యాలగూడ నియోజకవర్గ భారాస ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం పట్టణంలో భారాస కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు మిర్యాలగూడ పట్టణంలోని ప్లైఓవర్ బ్రిడ్జి నుండి సాగర్ రోడ్డు మీదుగా రాజీవ్‌చౌక్ వరకు చేపట్టిన రోడ్‌షోకు అపూర్వమైన స్పందన లభించింది. మిర్యాలగూడ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని వేములపల్లి, మాడ్గులపల్లి, అడవిదేవులపల్లి, దామరచర్ల, మిర్యాలగూడ మండలాల నుండి భారీగా తరలిరావడంతో మిర్యాలగూడ పట్టణం జనసంద్రాన్ని తలపించింది. బిఆర్ఎస్ శ్రేణులు పూలు చల్లుతూ నృత్యాలు, అటపాటలతో కేటిఆర్‌కు ఘనస్వాగతం పలికారు. రోడ్‌షో ప్రాంతమంత గులాభిమయంగా మారి కేటిఆర్ మాట్లాడుతుంటే ఈలలు, కేరింతలు, చప్పట్లతో మారుమోగింది. తెలంగాణ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కళాకారులు అలపించిన అటలు సబికులను అకట్టుకున్నాయి. జై తెలంగాణ నినాదాలతో సబికుల నుండి ప్రతిస్పందనను అశించిన కేటిఆర్ వారి ఉత్సాహాన్ని చూసి తన ప్రసంగాన్ని కొనసాగించారు. రోడ్‌షో విజయవంతానికి కృషి చేసిన గులాభి శ్రేణులు కార్యక్రమం విజయవంతం కావడంతో వారిలో జోష్ నింపింది. మహిళలు, యువకులు కేటిఆర్ తమ ప్రసంగంలో ప్రభుత్వ పథకాలను వివరిస్తూంటే హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ గాలిలో చేతులుపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంపిపి నూకళ తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నాగార్జుచారి, ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్, యువ నేతలు నల్లమోతు సిద్ధార్థ, నల్లమోతు చైతన్య, జడ్‌పి కో-అప్షన్ సభ్యులు మోసిన్‌అలీ, ఎఎంసి చైర్మన్ బైరం బుచ్చయ్య, వైస్‌చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు,పాక్స్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య, కౌన్సిలర్లు నిరంజన్‌రెడ్డి, ఇలియాస్, ఉదయ్‌భాస్కర్, మల్గం రమేష్, సాధినేని స్రవంతిశ్రీనివాస్‌రావు, ఎఎంసి మాజీ చైర్మన్ చిట్టిబాబునాయక్, మాజీ వైస్‌చైర్మన్ యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎండి షోయబ్, ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, నాయకులు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, పూనాటి లక్ష్మీనారాయణ, సాధినేని శ్రీనివాస్‌రావు, వేణు, పోల నాగార్జున, కోటేశ్వర్‌రావు, తుమ్మల ఫణికుమార్, ఫహిమోద్దీన్, ఇమ్రాన్, గయాస్ తదితరులు పాల్గొన్నారు.

# బైపాస్ రోడ్డు గుంతలమయం..

## నిత్యం సిమెంట్ లారీలు, ఇతర వాహనాలు వెళ్లే రహదారి ఇదే గుంతలతో వాహన రాకపోకలకు ఇబ్బందులు



**హుజూర్‌నగర్‌టౌన్ , ప్రభాతవార్త**

హుజూర్‌నగర్‌లోని కోదాడ రహదారి నుంచి మేళ్లచెరువు, మఠంపల్లికి వెళ్లే బైపాస్ రహదారి గుంతలమయంగా మారి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. నియోజకవర్గంలోని మేళ్లచెరువు, మఠంపల్లిలలో 15కుపైగా సిమెంట్ ఫ్యాక్టరీలకు చెందిన వందలాది భారీ లారీలు, మేళ్లచెరువు శివాలయం, మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి, ఎర్రవరం బాల ఉగ్రనరసింహస్వామి దేవాలయాలకు వచ్చీపోయే భక్తులకు ఇదే ప్రధాన బైపాస్ రహదా రి. అంతేగాకుండా మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం, హుజూర్‌నగర్ మండలాలకు చెందిన వ్యవసాయ రవాణా వాహనాలు, అలాగే పలు గ్రామా లకు వెళ్లే కార్లు, ట్రాక్టర్లు, ఆటోలు, ఇతర వాహనాలు వందలాదిగా ప్రతిరోజు హుజూర్‌నగర్, కోదాడ, మిర్యాలగూడ తదితర ప్రాంతాలకు ఈ బైపాస్ రహదారి ద్వారానే వచ్చిపోతూ ఉంటాయి. అయితే 6 కిలోమీటర్ల ఈ రహదారిలో ఒక కిలోమీటర్ వరకు రహదారి పూరి_ ్తగా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనాలు ఆ గుంతల్లో పడి దెబ్బతింటూ రోడ్ల మీద ఎన్నో భారీ వాహనాలు నిలిచిపోయే పరిస్థితి అనేకసార్లు ఈ గుంతల వల్ల జరుగుతుంది. కోదాడ నుండి హుజూర్‌నగర్‌కు వచ్చే దారిలో ముక్త్యాల కాలువ వద్ద నుంచి ప్రారంభమయ్యే ఈ బైపాస్ రహదారి గుండానే ప్రముఖ పుణ్యక్షేత్రంగా ఈ మధ్య వార్తల్లోకి వచ్చిన ఎర్రవరం బాల ఉగ్రనరసింహస్వామి దేవాలయానికి వెళ్లే దారి కూడా ఇదే కావడంతో నిత్యం ఈ రహదారి రద్దీ పెరిగి ఇటీవల ఇంకా వాహనాల రాకపోకలు ఇంకా పెరిగాయి. ప్రతిరోజు వందలాది వాహనాలు వచ్చీ పోతుండే ఈ రహదారిలో ఏర్పడ్డ భారీ గుంతల వల్ల ఎర్రవరం దేవాల యానికి వచ్చీపోయే భక్తుల వాహనాలతోపాటు ఇతర ప్రాంతాలకు సిమెంట్ రవాణా చేసే లారీలకు ఇబ ్బందిగా మారుతుంది. సిమెంట్ లారీలు ఇదే మార్గం గుండా బెంగుళూరు, చెన్నై, మహారాష్ట్ర, హైద్రాబాద్, విజయవాడ, ఖమ ్మం, వరంగల్‌లాంటి ప్రాంతాలకు వెళుతుంటాయి. అలాంటి ఈ రహదారిలో ఏర్పడ్డ గుంతలవల్ల వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే రోడ్డు మరమ్మతులు చేసి బైపాస్ రహదారిని బా గు చేయాలని పలువురు కోరుతున్నారు.



### ప్రభుత్వ నిధులు రాగానే రోడ్డు బాగు చేస్తాం..

**ఆర్అండ్‌బి జెఈ శివకుమార్**

6 కిలోమీటర్ల బైపాస్ రహదారిలో గతంలో కొంత భాగం మరమ్మతులు చేశాం. ఇదే రహదారిలో మరో కిలోమీటర్ వరకు ఉన్న గుంతలు పూడ్చేందుకు అవసరమైన నిధుల కోసం త్వరలో ప్రభుత్వానికి నివేదిక పంపి నిధులు రాగానే వెంటనే పనులు ప్రారంభించి రోడ్డు మీద ఉన్న గుంతలు పూడ్చి రవాణా సమస ్యను పరిష్కరిసా_ ్తం.



# రాష్ట్రస్థాయి చిత్రలేఖనంలో లోటస్‌స్కూల్ విద్యార్థి ప్రతిభ



**మిర్యాలగూడ, నవంబర్ 20 ప్రభాతవార్త**

ఎన్టిపిసి లిమిటెడ్ గవర్నమెంట్ అఫ్ ఇండియా ఎంటర్ ప్రైజెస్ తెలంగాణలో ఈనెల 16న నిర్వహించిన రాష్ట్రస్థాయి బాలబాలికల చిత్రలేఖనంలో మిర్యాలగూడ పట్టణం అశోక్‌నగర్‌లో గల లోటస్ హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థి కె.రిత్విక్‌రెడ్డి వేసిన సేవ్ ఎర్త్ అనే అంశంలో ప్రత్యేక బహుమతి లభించింది. ఈ బహుమతి ద్వారా రూ.7500, సర్టిఫికెట్, రూ.2వేలు, మెమోంటో, సర్టిఫికెట్ గెలుచుకున్నాడని లోటస్ హైస్కూల్ చైర్మన్ బొడ్డుపల్లి వరప్రసాద్, డైరెక్టర్, డాక్టర్ సుష్మ, ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్‌రెడ్డిలు తెలిపారు. బహుమతి సాధించిన విద్యార్థిని అభినందించారు. ఈ బహుమతిని ఎన్‌టిపిసి భవన కవాడిగూడ సికింద్రాబాద్‌లో ఎన్టిపిసి అధికారులు అందజేస్తారని చిత్రకారుడు విజయ్‌కుమార్ తెలిపారు.

# యాదాద్రి ఆలయానికి బ్యాటరీతో నడిచే రెండు వాహనాలు విరాళం

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంకు యాదగిరిగుట్ట సెంట్రల్ బ్యాంకు వారు రెండు బ్యాటరీలతో నడిచే వాహనాలను విరాళంగా ఇచ్చారు. ఈ వాహన విలువ ఒక్కొక్కటి సుమారు రూ.7లక్షలు కాగా మొత్తంగా రెండు వాహనాలకు కలిపి రూ.14 లక్షల విలువ చేస్తుందని తెలిపారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు నడవడానికి వీలు లేక ఇబ్బంది పడే భక్తుల కోసం ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగుల కోసం ఈ వాహనాన్ని కొండపైన బస్టాండ్ పక్కన గల ఘాట్ రోడ్డు నుండి ఆలయ మాడవీధుల వరకు భక్తులను సురక్షితంగా చేర్చడానికి ఉపయోగించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ గీతారెడ్డి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యాదగిరిగుట్ట బ్రాంచ్ మేనేజర్‌లు ప్రారంభించారు.



# యాదాద్రిలో కార్తీక మాస విశిష్టతను వివరిస్తూ దీపోత్సవం

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి అనుబంధాలయమైన శ్రీ పర్వత వర్ధినికి సమేత రామలింగేశ్వర స్వామివారి శివాలయం నందు కార్తీక మాసం పురస్కరించుకుని సామూహిక కార్తీక దీపోత్స వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి శివాలయంలో సోమవారం సాయంత్రం సామూహిక దీపాలను వెలిగించి దీపం విశిష్టతను తెలియజేస్తూ మంత్రోచ్ఛరణలతో కార్తీక మాస దీపోత్స వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు భక్తులు పాల్గొన్నారు.



# శాంతియుత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

## -మావోయిస్ట్ ప్రభావిత పోలీంగ్ స్టేషన్‌లలో పర్యటించిన ఎన్నికల పరిశీలకులు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా, పకడ్బందీ చర్యలు తీసుకోవాలని భూపా లపల్లి అసెంబ్లీ ఎన్నికల జనరల్, పోలీసు పరిశీ లకులు అభయ్ నందన్ అభిస్తే, అమిత్ కుమార్ అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని మావోయిస్ట్ ప్రభావిత పోలీంగ్ స్టేషన్‌లైన దూదేకులపల్లి, ఆజంనగర్, ధీక్షకుంట, నందిగామ, పంబాపూర్, రాంపూర్, గోళ్లబుద్ధారంలో ఎన్నికల పరిశీలకులు పర్యటించి, పోలీంగ్ స్టేషన్‌లలో మౌళిక సదుపాయాలు



పరిశీలించి, ఓటర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శాంతియుత వాతావ రణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియో గించుకోవాలని అన్నారు. మావోయిస్ట్ ప్రభావిత కేంద్రాలపై నిఘా ఉంచాలని పోలీసులకు సూచించారు. అలాగే ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడితే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీంగ్ కేంద్రాల్లో అవస రమైన అన్ని వసతులు కల్పించా లని, ర్యాంపులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పోలీంగ్ ప్రక్రియకు అవసరమైన పనులను ముందస్తుగా ప్రణా ళికతో పూర్తి చేయాలన్నారు. ఎన్నికల్లో అన్ని శాఖల అధి కారులు సమన్వయంతో, సమిష్టిగా పనిచేసి స్వేచ్ఛాయుత పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా సమర్థవంతంగా పనిచేయాలని ఎన్నికల పరిశీలకులు అభయ్ నందన్ అభిస్తే, అమిత్ కుమార్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి సిఐ రామ్‌నర్సింహ రెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ సంధ్యారాణి పాల్గొన్నారు.

# యువ ఓటర్ల భాగస్వామ్యం పెంచడానికి స్వీప్

## రిటర్నింగ్ అధికారి, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

## జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన ఆర్ఓ

## కొనసాగుతున్న ఓటరు చైతన్య కార్యక్రమాలు

పోచమ్మ మైదాన్, నవంబర్ 20, ప్రభాతవార్త

యువ ఓటర్ల భాగస్వామ్యం పెంచడానికి స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలెక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వరంగల్ (తూర్పు) రిటర్నింగ్ అధికారి, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఓటరు చైతన్య కార్యక్రమంలో భాగంగా వరంగల్ (తూర్పు) 106 నియోజకవర్గ పరిధిలో సోమవారం ఏవివి కళాశాల వద్ద నుంచి ఎంజిఎం చౌరస్తా వరకు నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీని ఆర్ఓ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ఓ మాట్లాడుతూ వరంగల్ జిల్లా పరిధిలో కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటరు చైతన్య, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని, మెప్మా నుండి ఆర్‌పిలు, సిఓలు, ఏవివి కళాశాల ఎన్‌సిసికి చెందిన విద్యార్థిని, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ఓటుహక్కును వినియో గించుకోవాలని కోరుతూ అవగాహన కల్పించారు. ముఖ్యంగా 18, 19 సంవత్సరాల లోపు యువ ఓటర్లు వారి ఓటుహక్కును వినియో గించుకోవాలని కోరుతూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగు తుందన్నారు. ఈనెల 30న జరిగే ఓటింగ్‌లో యువత పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపు నిచ్చారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలో దాదాపు 150 స్వీప్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. పూర్తిస్థాయిలో పోలింగ్ శాతాన్ని పెంచడానికి ప్రతి ఒక్కరు సహకారం అవసరం అని, ప్రజలు




డబ్బు, మద్యం వంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలని ఆర్ ఓర్లను కోరారు. ర్యాలీ అనంతరం ఎంజిఎం చౌరస్తా వద్ద పాల్గొన్న సిబ్బందిచే ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు రిటర్నింగ్ అధికారి అనిసుర్ రషీద్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, ఇండస్ట్రీస్ జీఎం నర్సింహామూర్తి, డిపిఆర్ఓ ఆయూబ్ ఆలీ, నియోజకవర్గ నోడల్ అధికారి రాజేష్ కుమార్, సిడిపిఓ విశ్వజ, టిఎంసి రమేష్, సిఓలు ఆలీ, రాజ్ కుమార్, రజిత, రమ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ భాగ్యమ్మ తదితరులుపాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికలు దేశ, రాష్ట్ర భవిష్యత్‌కు దిశానిర్దేశం

మొదటి పేజి తరువాయి :

చేసిన సభలో కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా హాజరై మాట్లాడుతూ మొదట నియోజకవర్గంలోని కొమురెల్లి మల్లన్న, సిద్దుల గుట్ట సిద్ధేశ్వరుని ఆశీస్సులు ఉండాలని, తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు దేశ, రాష్ట్ర భవిష్యత్‌కు దిశా నిర్దేశం లాంటి వన్నారు. నిజాం రాచరిక పాలన, రజాకార్ల అఘాయి త్యాలకు నాటి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితో తెలంగాణ రాష్ట్రం ప్రజలు విముక్తి పొందారన్నారు. ఎంఐఎం పార్టీకి భయపడ్డ కేసీఆర్ సెప్టెంబరు17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహి ంచేందుకు వెనకడుగు వేస్తున్నారని, తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అధికారికంగా హైదరాబాద్ విమోచన దినోత్సవం నిర్వహిస్తా మన్నారు. ఈసందర్భంగా వీరబై రాన్‌పల్లిలో రజాకార్ల దుశ్చర్య దినోత్సవంగా జరుపు కుంటా మన్నారు. బైరాన్‌పల్లి అమరులను స్మరించు కుంటూ స్మారక స్మృతి నిర్మించ బోతున్నా మన్నారు. ప్రస్తుత అధికార పార్టీ ఎమ్మెల్యే భూకబ్జాలు, ల్యాండ్ మాఫియా చేస్తుంటే ఇప్పుడు వచ్చిన అభ్యర్థి కూడా అదేకోవకు చెందిన వ్యక్తి అని ఆరోపించారు. కేసీఆర్, ఎంఐఎం రెండు పార్టీలు ఒకే డీఎన్ఏకు చెందినవని, 2జీ కేసీఆర్, 3జి ఎంఐఎం, 4జి కాంగ్రెస్ అని మూడు కుటుంబ పార్టీలేనని, బీజేపీ ఒక్కటే ప్రజల పార్టీ అన్నారు. మోడీని ఈ ప్రపంచం విశ్వగురువుగా గుర్తించిందని, జి 20సదస్సులో ప్రపంచ నాయకుడిగా మోడీకి



ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. 70ఏళ్ల స్వాతంత్రావనిలో బ్రిటీష్ భవనాల్లోనే పరిపాలన జరుపుకున్నామని మోడీ వచ్చిన తరువాత కొత్త పార్లమెంట్ నిర్మాణం చేసుకుని దేశ ఔన్నత్యాన్ని మరింత పెంచామన్నారు. మోడీ కృషివెల్ల చంద్రయాన్‌కు వెళ్లి మూడురంగుల జెండాను ఎగురవేయగలిగామని, 75ఏళ్ల స్వాతంత్ర్యంలో ఏ పార్టీ వ్యక్తి తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రిని చేయలేదని, బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ వ్యక్తిని సీఎం చేసి గౌరవిస్తామన్నారు. అదేవిధంగా మాదిగర రిజర్వేషన్లకు బీజేపీ పార్టీ కట్టుబడి ఉందని, అది చేసి నిరూపిస్తాం అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు పొందిందని, బీజేపీ అధికారంలోకి రాగానే కేసీఆర్‌తోపాటు ఆయన కుటుంబం జైలుకు వెళ్లక తప్పదన్నారు. మిషన్ భగీరథ, పాస్‌పోర్టు, మియాపూర్ భూములు, ఔటర్‌రింగ్‌రోడ్డు, మిషన్ కాకతీయ, మిషన్‌భగీరథ, ఓఆర్‌లతో వేల కోట్లు అవినీతి జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా ముస్లింలకు కల్పించిన నాలుగు శాతం రిజర్వేషన్లు బీజేపీ అధికారంలోకి రాగానే తొలగించి ఎస్సీ, బీసీలకు ఇస్తామన్నారు. నిజాంబాద్‌లో పసుపు రైతులకు అంతర్జాతీయంగా మార్కెట్ పెంచేందుకు బీజేపీ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ధాన్యానికి మద్దతు ధర రూ.3100కు పెంచుతామని, అర్హులైన ప్రతీ మహిళకు ఏడాదిలో నాలుగు సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యంకోసం పదిలక్షలు సాయం అందిస్తామని, వచ్చే ఏడాది అయోధ్య రామ మందిరంలో విగ్రహాల ప్రతిష్ఠకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ముఖ్య అతిథిగా రానున్నారని, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అయోధ్య యాత్రకు ఉచితంగా అవకాశం కల్పిస్తామన్నారు. మూడవసారి నరేంద్రమోడీని ప్రధానమంత్రి చేసేందుకు మనమంతా కంకణబద్ధులై పనిచేయాలని, నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థికి అవకాశం కల్పించాలన్నారు. కార్యక్ర మంలో మూడు నియోజకవర్గాలకు ఎమ్మెల్యే అభ్యర్థులు జనగామ ఆరుట్ల దశ మంత్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ గుండె విజయ రామా రావు, పాలకుర్తి లేగ రామ్మోహన్‌రెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు కేవీఎల్ఎన్.రెడ్డి, వార ణాసి పవన్‌శర్మ, మహంకాళి హరిశ్చంద్రగుప్తా, కె.శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాలకు బారికేడింగ్ ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్20, ప్రభాతవార్త



ప్రహరిలేని పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలకు బారికేడింగ్ ఏర్పాటు చేయాలని మహబూబాబాద్ ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక ఆదేశించారు. సోమవారం పోలింగ్ కేంద్రాల వసతుల కల్పనలను పరిశీలించేందుకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక మండలంలోని వి.ఎస్ లక్ష్మిపురం గ్రామంలోని హైస్కూల్‌ను సందర్శించారు. మన ఊరు మనబడి ప్రణాళికలో భాగంగా పాఠశాలకు అభివృద్ధి పనులు మంజూరైనప్పటికీ చేపట్టకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధుల్లో ఉత్సాహం లేకపోవడం అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముందుకు రాకపోవడం వంటి కారణాలతో విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని ఇది సరైంది కాదన్నారు. పాఠశాలల్లో గదులను పరిశీలిస్తూ పోలింగ్‌కు అనుకూలంగా ఉన్నాయా లేవా వాటిల్లో చేపట్టే పనులు, ఏర్పాటు చేసే సౌకర్యాలు అధికారులకు వివరించారు. కలెక్టర్ వెంట తహశీల్దారు భాగవాన్‌రెడ్డి, ఎంపిడివో వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# స్ట్రాంగ్ రూమ్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

నర్సంపేట, నవంబర్ 20, ప్రభాతవార్త



జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అసెంబ్లీ ఎన్నికల నిర్వా హణలో భాగంగా సోమ వారం పట్టణంలోని వ్యవ సాయ మార్కెట్ యార్డులో స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లా డుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు స్ట్రాంగ్ రూమ్‌తో పాటు ఇతర ఏర్పాట్లు, పకడ్బందీగా పోలీసులకు, అధికారులకు ఉండాలని సూచించారు. ఆమెతో పాటు ఆర్డీవో కృష్ణవేణి, ఏఆర్వో విశ్వప్రసాద్‌లు ఉన్నారు.

# ఓటుహక్కు అవగాహణ కరపత్రాల ఆవిష్కరణ

నెల్లికుదురు, నవంబర్ 20, ప్రభాతవార్త



ఓటుహక్కు ఉన్న ప్రతి ఓటరు తమతమ ఓటుహక్కును వినియో గించుకో వాలని స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్లో ఓటు హక్కు వినియోగంపై ఆరోగ్య మిత్ర స్వచ్ఛంధ సంస్థ ఆధ్వ ర్యంలో ముద్రించిన కరపత్రాలను ఎస్సై చేతుల మీదుగా ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ డేవిడ్, డాక్టర్ అశోక్, తండ సర్పంచ్, ఉపసర్పంచ్ రవి, ఆలేరు గ్రామపంచాయతీ కార్యదర్శి జానీపాష, ఏఎస్ఐ యాకయ్య, పోలీసులు రమాదేవి, ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని పురుగు మందులు విక్రయిస్తే చర్యలు

నర్సింహులపేట, నవంబర్ 20, ప్రభాతవార్త

అనుమతులు లేని పురుగుమందులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ అన్నారు. విత్తన దుఖాండ్లలతో స్టాక్ బోర్డు, ధరల పట్టికను ఏర్పాటు చేయాలని, విత్తనాలు, పుగురుమందులు విక్రయించేటప్పుటు తప్పనిసరిగ్గా రశీదులు ఇవ్వాలని సూచించారు.

## అదనపు బి.యులకు ఎఫ్.ఎల్.సి నిర్వహణ : కలెక్టర్ వెంకట్‌రావు



జిల్లాకు చేరుకున్న అదనపు బియులను ఈవీఎం గోదాంలో పార్టీల ప్రతినిధుల సమక్షంలో

సూర్యాపేట, నవంబర్ 20, ప్రభాతవార్త: ఎఫ్ఎల్‌సి నిర్వహణ చేపట్టామని కలెక్టర్, ఎన్నికల అధికారి ఎస్. వెంకట్‌రావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవీఎం గోదాంలో చేపట్టిన ఎఫ్ఎల్‌సీ అదనపు కలెక్టర్లు సీహెచ్ ప్రియాంక, ఏ. వెంకట్‌రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఆయా నియోజకవర్గంలో పోటీ అభ్యర్థులు ఎక్కువగా ఉన్నందున అదనపు బియులను తెప్పించి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో 12 మంది ఈసీఐఎల్ ఇంజనీర్లతో చేపట్టడం జరిగిందని తదుపరి నియోజకవర్గాలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నుండి సవరాల సత్యనారాయణ, బిజెపి నుండి అబిద్, కాంగ్రెస్ నుండి కరుణాకర్, బిఎస్‌పి నుండి స్టాలిన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నుంచి ఓటు అవకాశం

ఆలేరు, నవంబర్ 20, ప్రభాతవార్త: ప్రతి ఓటరు హక్కును వినియోగించుకునేలా ఎన్నికల కమిషన్ ప్రత్యేక దృష్టిని సారించాలని, ఈ నేపథ్యంలో మొదటి సారిగా 89 ఏళ్ల పైబడిన వృద్దులు, దివ్యాంగులకు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం కల్పించింది. అనారోగ్యంతో బాధపడుతున్న వృద్దులు, ఇతరుల సాయంలేనిదే బయటకు వెళ్లలేని దివ్యాంగులకు ఆ అవకాశాన్ని వినియోగించుకునేందుకు అవకాశం కల్పించింది. ఈ నేపథ్యంలో అర్హత ఉండి, నిర్ణీత గడువు తేదీలోగా ఫారం 12డీ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటి నుంచి ఓటు వేసే అవకాశాన్ని కల్పించారు.

## తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త: బీఆర్ఎస్ కుటుంబ పాలన అంతం కావాలి, తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జలాల్పురం, దేవలమ్మ నాగారం, గౌస్కొండ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ కుటుంబ పాలన అంతం కావాలని, సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అందరికీ ఇందిరమ్మ ఇల్లు వచ్చాయని గుర్తు చేశారు. ప్రజలందరూ బాగుపడాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేష్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన కోఆర్డినేటర్ గునిగంటి రమేష్ గౌడ్, నాయకులు మోటె రాజు, చేరాల సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో బీఆర్ఎస్ ప్రదర్శన

రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రమైన రాజాపేటలో ప్రదర్శన జరిపారు. కారు గుర్తుకు ఓటేయాలని గొంగిడి సునీతని గెలిపించాలని కోరారు. అనంతరం యాదగిరిగుట్టలో జరిగే కేటీఆర్ రోడ్ షోకు బయలుదేరారు. మండల పార్టీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం ఆధ్వర్యంలో జరిగింది.



## కేటీఆర్‌ను కలిసిన విజయసింహారెడ్డి



మిర్యాలగూడ, నవంబర్ 20 ప్రభాతవార్త: రాష్ట్ర అగ్రోస్ అభివృద్ధి సంస్థ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి బారాస రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కె.తారక రామారావును సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్న మంత్రి కేటీఆర్‌ను తన చిన్నకుమారుడు కిర్తినందన్‌రెడ్డితో కలిశారు. విజయసింహారెడ్డి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పిఏసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, సర్పంచ్ చౌగాని బిక్షంగౌడ్‌లున్నారు.

## వృద్దులు, అంగవైకల్యం వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

-సెక్టోరియల్ అధికారి కోటయ్యయాదవ్



మిర్యాలగూడ రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త: గతంలో ఉద్యోగులకు మాత్రమే ఉన్న పోస్టల్ విధానం ఈ సారి ఎన్నికలలో నూతనంగా 80 ఏళ్లపై బడిన (ఎస్‌వీఎస్‌సి), అంగవైకల్యం కలిగిన (ఎవిపిడి) ఓటర్లకు ఇంటి వద్ద నుండి ఓటు వేసే సౌకర్యం కల్పించబడిందని సెక్టోరియల్ అధికారుల సీనియర్ ట్రైనర్ గుడిపాటి కోటయ్యయాదవ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వృద్దులు, దివ్యాంగులు దరఖాస్తు చేసుకుంటే ఇంటి దగ్గరకే వచ్చి ఎలక్షన్ కమిషన్ ప్రతినిధులు వీడియోగ్రఫీ, మైక్రో అబ్జర్వర్ల పర్యవేక్షణలో ఓటు వేసుకునే వెలుసుబాటును ఎన్నికల సంఘం కల్పించడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియలో ఓటరు అటెస్టేషన్ కొరకు ఫామ్-13 ఎ(పింక్‌కవర్), 13-బి బ్యాలెట్ పేపర్ కవర్ బి(బ్లూకవర్)ఉంటాయన్నారు. అటెస్టేషన్ ఫామ్-13 బి రెండింటిని వేరువేరుగా ఫీల్ చేసి వాటిపైన బ్యాలెట్ పేపర్ క్రమ సంఖ్య రాసి, కవర్‌సి (ఎల్లోకవర్)లో పెట్టి సీల్ చేసి బాక్స్‌లో వేయాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని వృద్దులు, అంగవైకల్యం ఉన్న వారు వినియోగించుకోవాలన్నారు.

## జై భీమ్ యూత్ అసోసియేషన్ వారి ఆర్థిక సహాయం

రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండలం పారుపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన తాళ్లపల్లి ఎల్లమ్మ కుటుంబ సభ్యులకు సోమవారం జై భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మోత్కుపల్లి ప్రవీణ్ కుమార్, జ్యోతి, మార్కెట్ కమిటీ చైర్మన్, జై భీమ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మోత్కుపల్లి నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు భూపతి మహేష్, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రవి, కార్యదర్శి భూపతి బాలకిషన్, కోశాధికారి భూపతి వెంకటేష్, సభ్యులు భూపతి మోహన్, తాటికాయల ప్రసాద్, భూపతి శ్రీకాంత్, మోత్కుపల్లి భానుచందర్, తాళ్లపల్లి శ్రీకాంత్, తాటికాయల సిద్దులు, తాటికాయల సిద్దులు, భూపతి దుర్గయ్య, తాళ్లపల్లి భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## కురుములు బీఆర్ఎస్ వైపే



ఆలేరు, నవంబర్ 20, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కురుమ సామాజిక వర్గానికి ఆర్థిక అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తుందని ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుండె సంపత్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ కురుమల ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని ఆలోచనతో దేశంలో ఎక్కడ లేని విధంగా గొర్రెల పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు కురుమలను పట్టించుకోలేదని, కేవలం ఓటు బ్యాంకు గానే చూశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, సీఎం కేసీఆర్ గొల్ల కురుమలను పెద్దపీట వేశారని కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే సునీత కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ కుళ్ల సిద్దులు, వార్డు అధ్యక్షులు వస్పరి బాలయ్య, జెట్టా బాలనర్సయ్య, నియోజకవర్గం యువజన సెక్రటరీ జనరల్ వస్పరి శివ, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం అందజేత



నూతనకల్, నవంబర్ 29, ప్రభాతవార్త: మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన కొమ్ము వెంకటమ్మ అనారోగ్యంతో బాధపడుతూ సూర్యాపేటలోని అమ్మ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఆమెను సోమవారం తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం వారికి పీఏసీహెచ్ చైర్మన్ కనకటి వెంకన్న చికిత్స పొందుతున్న బాధితురాలిని పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, ఆలయ చైర్మన్ కనకటి పల్ల వెంకన్న, ఉపసర్పంచ్ మన్యం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికైన పేట విద్యార్థిని



సూర్యాపేట, నవంబర్ 20, ప్రభాతవార్త: రాష్ట్ర స్థాయి క్రికెట్ జట్టుకు జిల్లా కేంద్రానికి చెందిన కుడకుడ జెడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని పల్లవి ఎంపికైంది. ఉమ్మడి నల్గొండ జిల్లా టోర్నమెంట్ ఈ నెల 18న సూర్యాపేటలో జరిగింది. మంచి ప్రతిభ కనబర్చి బెస్ట్ బౌలర్‌గా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకుంది. అండర్ 17 బాలికల విభాగంలో రాష్ట్ర స్థాయిలో జరిగే క్రికెట్ జట్టులో విజయం సాధించి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని వ్యాయామ ఉపాధ్యాయురాలు తస్నీరు ప్రమీల, ప్రధానోపాధ్యాయురాలు రమణ, ఉపాధ్యాయురాలు వ్యాయామ ఉపాధ్యాయులు ఆకాంక్షించి అభినందించారు.

# మూడు గంటల కాంగ్రెస్ కావాలా? 24గంటల బీఆర్ఎస్ కావాలా..?

### బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి

పరకాల, నవంబర్ 20, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీకి ఓటువేస్తే మళ్లీ కరెంటు కష్టాలు తప్పవని, ఒకనాడు రైతులు కరెంట్ కోసం ఎంతో గోస పడ్డారని, మళ్లీ ఆ కష్టాలు రాకూడదని పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలం చౌల్లపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 3గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలో 24గంటల కరెంటిచ్చే రైతులను ఆదుకొనే బిఆర్ఎస్ కావాలో ప్రజలు ఆలోచించాలని సూచించారు కాంగ్రెస్‌కు ఓటేసి 60 ఏండ్లు పడ్డ గోస మళ్లీ పడొద్దని అన్నారు. కాంగ్రెస్‌ని నమ్మిన కర్ణాటక ప్రజలు, రైతులు ఆగమవుతున్నారని అన్నారు. కరెంటు లేక పంటలెండుతున్నాయని 3 గంటల్లో 30 సార్లు ట్రిప్పులు ఆ పరిస్థితి మనం తెచ్చుకోవద్దని అన్నారు. బిఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి సాధ్యమని, సీఎం కేసిఆర్ హయాంలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు. కేసిఆర్ అంటే ఒక నమ్మకమని, ప్రజలకు కేసిఆర్ పట్ల విశ్వాసముందని, ప్రతి ఒక్క హామీని కూడా కేసిఆర్ అమలు చేశారని అన్నారు. ఓట్ల కోసం, ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్, బిజెపి పార్టీలు తీసుకొచ్చిన మ్యానిఫెస్టో ఝూటా మ్యానిఫెస్టో అని ధ్వజమెత్తారు. ఆ మ్యానిఫెస్టోను నమ్మితే కర్ణాటక ప్రజలకు పట్టిన గతే మనకు పడుతుందని హెచ్చరించారు. కేసిఆర్ భరోసా పొందుపరిచిన హామీలు నెరవేర్చే దమ్ము కేసిఆర్‌కు ఉందని అన్నారు.





**మోటర్లకి మీటర్లు పెడతాం... మూడు గంటలు కరెంటు ఇస్తాం అన్న పార్టీలు కావాలా...?**

రైతన్నని కడుపులో పెట్టుకున్న పార్టీ బీఆర్ఎస్ తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆత్మకూరు మండలం నాగయ్యపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ పరకాల నియోజకవర్గ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల వ్యవసాయ మీటర్లకి మోటర్లు పెడుతాం అని బిజెపి పార్టీ, మూడు గంటల కరెంటు ఇస్తాం అని, కాంగ్రెస్ పార్టీలు రైతులను మోసం చేస్తున్నాయని, తెలంగాణ రైతులకు బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం, రైతుబంధు, రైతుబీమా, 24గంటల కరెంటు ద్వారా వ్యవసాయాన్ని పండగలా చేసిందని తెలిపారు. నాగయ్యపల్లి గ్రామానికి అన్ని రకాలుగా అభివృద్ధి చేశాం ప్రజలందరు అభివృద్ధి వైపు నిలబడి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి గెలుపుపై దివ్యాంగుల ప్రచారం

### -ట్రై వాహనాలతో గ్రామాల్లో ర్యాలీలు

ప్రభాతవార్త- పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కూరుతూ దయన్న దివ్యాంగుల సేవా సమితి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పాలకుర్తి మండలంలోని పలు గ్రామాల్లో దివ్యాంగులు త్రిచక్ర వాహనాలతో పలు గ్రామాల వాడ, వాడల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. దీనికి ఆయా గ్రామాల్లోని దివ్యాంగులు తమ వాహనాలతో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ర్యాలీ పాలకుర్తి మండలంలోని సిరిసిన్నగూడెం, వల్మిడి, ముత్తారం గ్రామాల్లో జరిగింది.



గ్రామాల్లోని వాడవాడల్లో గెలుపుకై నినాదాలు చేశారు. మార్గ మధ్యలో కలిసిన కూలీలు, ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఉన్న దివ్యాంగులకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకున్న తీరు, ఆసరా, ఇక్కడ దయాకర్‌రావు దివ్యాంగులకు చేసిన సాయం ప్రోత్సాహం ప్రతి ఒక్క దివ్యాంగులకు గ్రామాల్లో ప్రచారం చేసి దయన్న గెలుపులో దివ్యాంగులు ప్రజలు తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి దయన్న గెలుపులో భాగస్వామ్యం కావాలని సంఘు నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వల్మిడి ఎంపిటిసి తాళ్ల సోమనారాయణ, సర్పంచ్ కత్తి, సైదులు, దయన్న, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల సోమనారాయణ, సర్పంచ్ కత్తి సైదులు, దయన్న దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఆలయాలకు పోటెత్తిన భక్తజనం

ప్రభాతవార్త- సుబేదారి:

హనుమకొండ ఎక్సైజ్ కాలనీలోని శ్రీలక్ష్మిగణపతి ఆలయంలో కార్తికమాసం రెండో సోమవారం కావటంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివుడికి అభిషేకాలు హోమాలు పూజలు నిర్వహించారు. శివనామస్మరణతో ఆలయ వీధులు భక్తులతో నిండిపోయాయి.



## నాయిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

ప్రభాతవార్త- సుబేదారి:

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజిపేట 62వ డివిజన్ ఎస్సీ కాలనీకి చెందిన కుమ్మరి రవికుమార్ ఆధ్వర్యంలో దాదాపు 100 మంది వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజావ్యతిరేక విధానాలకు విసుగు చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ స్కీమ్‌లకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. కుమ్మరిస్వామి, కమ్మరి నాగరాజు, మంద కుమారస్వామి, తిప్పరపు సురేందర్, మంద హరీష్, కుమ్మరి జేజరావు, కుమ్మరి రాజు, కుమ్మరి రాంచందర్, కుమ్మరి సురేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. లు హారతులతో స్వాగతం పలికారు. బిఆర్ఎస్ పాలనతో విసుగుపోయామని, ఈ సారి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గజపాక రమేష్, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, యువజన కాంగ్రెస్ నేషనల్ డెలిగేట్ టి.సాగరిక, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కుల రత్నాకర్‌రెడ్డి, మహమ్మద్ రఫీ, మహమ్మద్ గౌసన, షేక్ అజ్గర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పరకాలకు హోం మంత్రి రాక

### -ముస్లిం మైనార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొననున్న మంత్రి

### -మైనార్టీ పట్టణ అధ్యక్షుడు బియాబాని

పరకాల, నవంబర్ 20, ప్రభాతవార్త



పరకాలలో మంగళవారం పరకాల పట్టణంలో మధ్యాహ్నం రెండు గంటలకు ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి ముస్లిం మైనార్టీ కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ రానున్నట్లు మైనార్టీ పట్టణ అధ్యక్షుడు యండి బియాబాని ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ హాజరవుతున్న సమావేశానికి ముస్లిం మైనార్టీలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. సీఎం కేసీఆర్ హయాంలో ముస్లిం మైనార్టీలు ఎంతగానో అభివృద్ధి చెందారన్నారు. ఈ ఎన్నికల్లో ముస్లింలు గడపగడపకు వెళ్లి బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి విజయానికి పాటుపడాలని తెలిపారు. షాదీముబారక్ పథకంతో ఎంతో మంది ముస్లింలు లబ్ధి పొందారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే మధన్‌రెడ్డి ముస్లిం మైనార్టీల కోసం పట్టణంలో షాదీఖాన నిర్మాణానికి నిధులు కేటాయించారన్నారు. పరకాలలో మూడవసారి బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి విజయానికి తోడ్పడతామని వెల్లడించారు.

# రోజు రోజుకు మంత్రి ఎర్రబెల్లికి పెరుగుతున్న మద్దతు

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



రోజు రోజుకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకి ప్రజల మద్దతు పెరుగుతున్నది. తాజాగా పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామ పంచాయతీ పెద్ద తండాకు చెందిన మహిళలు దయాకర్ రావుని కలిసి ఈ ఎన్నికల్లో ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా దయాకర్ రావు వారితో మాట్లాడుతూ ప్రజలు తమకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని చెప్పారు. నేను మీ కుటుంబ సభ్యుడిని, మీ కష్ట సుఖాల్లో పాలు పంచుకునే వాడినని మీకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని మంత్రి చెప్పారు. అందుకు వాళ్లంతా మంత్రికే ఈ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపిస్తామని హామీ ఇచ్చారు.

## ఈ నెల 22న హన్మకొండకు రానున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్

ప్రభాతవార్త-బాలసముద్రం:

ఈ నెల 22న హన్మకొండకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రానున్నారు. బిజెపి వరంగల్ పశ్చిమ అభ్యర్థి రావు పద్మకు మద్దతుగా ప్రచారంలో పవన్ కళ్యాణ్ పాల్గొననున్నారు. భారీ బహిరంగా సభకు బిజెపి శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో బిజెపి, జనసేన కలిసి పోటీ చేస్తున్న తరుణంలో బిజెపి అభ్యర్థులకు మద్దతుగా పవన్ కళ్యాణ్ ప్రచారంలో పాల్గొననున్నారు. 22న పవన్ కళ్యాణ్ పర్యటనను విజయవంతం చేయడానికి ఇటు జనసైనికులు అటు బిజెపి శ్రేణులు సిద్ధం అవుతున్నారు.

# అభివృద్ధికే ఓటు వేయాలి

### -వెల్లంపల్లిలో ప్రచారం నిర్వహించిన చల్లా జ్యోతి



పరకాల, నవంబర్ 20, ప్రభాతవార్త

తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పరకాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి కోరారు. సోమవారం పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రాష్ట్రం చీకటి అవుతుందని, మళ్లీ పాతరోజులు వస్తాయన్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు మాటలు నమ్మవద్దన్నారు. పరకాల నియోజకవర్గం ఇప్పటికే ఎంతో అభివృద్ధి చెందిందని, మూడోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని, మంచి వ్యక్తి ధర్మారెడ్డిని మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ ముఖ్య నాయకులు, నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



మఠంపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మి నరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చ కులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## శివాలయాల్లో కార్తీక శోభ

నేరేడుచర్లటౌన్ నవంబర్ 20 ప్రభాతవార్త

నేరేడుచర్ల పట్టణ, మండలంలోని శివాలయాల్లో సోమవారం కార్తీక శోభ సంతరించుకుంది. నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాదశర్మ, మండలంలోని సోమప్ప దేవాలయంలో ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రిల ఆధ్వర్యంలో ప్రతే ్యక అభిషేకాలు,పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలో ్ల పాల్గొన్నారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు వేకువజాముననే పుణ్యస్నానాలు చేసి గృహాలలో, ఆలయాల ఆవరణలో కార్తీక దీపాలువెలిగించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి చైర్మన్లు రాచకొండ రామకోటేశ్వరరావు, రాచకొండ శ్రీనివాసరావులు పర్యవేక్షించారు.



## తాత్కాలిక బిల్ కలెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

నేరేడుచర్లటౌన్ నవంబర్ 20 ప్రభాతవార్త

రాజకీయ పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్న నేరేడుచర్ల మండలం సోమారం గ్రామ పంచాయితీలో తాత్కాలికంగా బిల్ కలెక్టర్‌గా పని చేస్తున్న సిబ ్బందిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కమిటి సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. సోమవారం నేరేడుచర్లలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమారం గ్రామ పంచాయితీలో కమాటిగా పని చేస్తున్న ఒక వ్యక్తిని తాత్కాలికంగా బిల్ కలెక్టర్‌గా నియమిస్తే తను ఇష్టానుసారంగా గ్రామంలో అనేక ఇండ్లకు వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే పెన్షన్లు, దళితబంధు, రైతుబంధు రాదని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని వెంటనే ఎన్నికల అధికారులు అతనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో మండల కార్యదర్శి ఎల్లబోయిన సింహాద్రి, కత్తి శ్రీనివాసరెడ్డి, రావుల సత్యం, లక్ష్మి, శ్రీను, వెంకన్న, రేఖ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబుకు పూర్తిస్థాయి బెయిల్ పట్ల నేరేడుచర్లలో సంబరాలు



నేరేడుచర్లటౌన్ నవంబర్ 20 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఆంధ్ర ప్రదేశ్ హైకోర్ట్ పూర్తి స్థాయి బెయిల్ మంజూరు పట్ల సోమవారం రాత్రి నేరేడుచర్లలో చంద్రబాబు అభిమానులు బాణ సంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చ ంద్రబాబు అరెస్ట్ అయిన నాటి నుండి పూర్తిస్థాయి బెయిల్ మంజూరయ్యేంతవరకు సహకారం అందించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు పాల్వాయి రమేష్‌ను చంద్రబాబు అభిమానులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుంకర క్రాంతికు మార్, ఇంజమూరు వెంకటయ్య, పొనుగోటి జంగారావు, రాంబాబు, నారాయణ, వేమూరి నారాయణ, చిట్టి బాబు, కిశోర్, శ్రీనివాసరావు, సత్యనారాయణ, కుంకు మోహన్, నిమ్మగడ్డ సుబ్బారావు, రావులపల్లి రోశయ్య, రాంబాబు, సురేందర్, వెంకటేశ్వర్లు, నాగభూషణం, రవి, మాలాద్రి, సుంకర ప్రదీప్తి, కుంకు ఆదిలక్ష్మి, కుంకు సులోచన, సుబ్బమ్మ, అన్నపూర్ణ, రాధ, వేమూరి నాగవేణి, మనీ, సంగీత, కవిత, సుజాత, రమణ, జయమ్మ, విజయమ్మ, రాజేశ్వరి, ఉష, రాఘవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ వైస్ గవర్నర్‌గా రాచకొండ విజయలక్ష్మి

నేరేడుచర్లటౌన్ నవంబర్ 20 ప్రభాతవార్త



వాసవి క్లబ్ వైస్ గవర్నర్‌గా నేరేడుచర్లకు చెందిన రాచకొండ విజయలక్ష్మి ఎంపికయ్యారు. విజయలక్ష్మి గతంలో నేరేడుచర్ల వనితాక్లబ్ అధ్యక్షురాలిగా. వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్‌గా, జోన్ చైర్మన్‌గా, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్‌గా, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కోశాధికారిగా, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షురాలిగా, జిల్లా కార్యదర్శిగా, వికాస తరంగిణి నేరేడుచర్ల శాఖ అధ్యక్షురాలిగా పని చేశారు. 2019 సంవత్సరంలో ఉత్తమ మహిళ వ్యాపారవేత్త అవార్డు, వైశ్య గురురత ్న అవార్డులను అందుకున్నారు. ఆమె వాసవి వనిత క్లబ్‌లకు చేసిన సేవలను గుర్తించి కోదాడలో జరిగిన డిసా ్కన్‌లో 2024 సంవత్సరానికి వైస్ గవర్నర్‌గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి వైస్ గవర్నర్‌గా నియమించినందున 2024 సంవత్సరంలో వాసవి డిస్ట్రిక్ట్ 104 జిల్లాలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తానని, సమాజంలో అన్ని వర్గాల వారికి విశేష సేవా కార్యక్రమాలు చేపడతానని అన్నారు. తన నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వైస్ గవర్నర్‌గా ఎంపికైన రాచకొండ విజయలక్ష్మిని నేరేడుచర్ల వాసవి వనితాక్లబ్ సభ్యులు, మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు, స్థానికులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులు వ్యాసరచనలపై మక్కువ చూపాలి



హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 20 ప్రభాతవార్త

విద్యార్థులు చిన్నతనం నుండే వ్యాస రచనతోపాటు పోటీ పరీక్షల్లో పాల్గొని ప్రతిభ చూపాలని 4వ వార్డు కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పట్టణ వాసవి సేవా వారి ఆధ్వర్యంలో నవంబర్ 14 నుంచి 22 వరకు నిర్వహించే బాలల దినోత్సవాన్ని పురస ్కరించుకొని పట్టణానికి చెందిన దాసా నాగేశ్వరరావు సౌజన్యంతో విద్యార్థులకు పండిట్ జవహర్‌లాల్ నెహ్రు జీవిత చరిత్ర అనే అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలలో మొదటి మూడు స్థానాలు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి సేవా అధ్యక్షులు ముకా ్క ఫృద్వీకుమార్, మహిళ అధ్యక్షురాలు తమ్మన సుజాత, తమ్మన నాగేశ్వరరావు, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, స్రవంతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్,ప్రభాకర్,వెంకటేశ్వర్లు, దీనారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల వాసవి క్లబ్‌కు ఉత్తమ అవార్డ్

### ఉత్తమ వనిత క్లబ్ అధ ్యక్షురాలిగా వీరవెల్లి శ్రీలత




నేరేడుచర్లటౌన్ నవంబర్ 20 ప్రభాతవార్త

అన్ని రంగాల్లో ఉత్తమ సేవా కార్య క్రమాలు నిర్వహించిన నేరేడుచర్ల వాసవి క్లబ్‌కు ఉత్తమ క్లబ్, వనిత క్లబ్ అధ్యక్షురాలు వీరవెల్లి శ్రీలత కోటేశ్వరరావులలకు ఉత ్తమ వనిత క్లబ్ అధ్యక్షురాలిగా ఎంపికై అవార్డు అందుకున్నారు. కోదాడలోని మేళ్లచెరువు కాశీ విశ్వనాథ్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన డిస్కాన్‌లో 2023 సంవత్సరానికి డిస్రి ్టక్ట్ 104లో సుమారు 70 క్లబ్‌లలో విశేష సేవలు అందించినందుకుగాను ఉత్తమ వాసవి క్లబ్‌గా, ఉత్తమ అధ్యక్షురాలిగా ఎంపిక చేసి అవార్డు ఇచ్చారు. ఇటీవల మిరా ్యలగూడలో నిర్వహించిన రీకాన్‌లో నేరేడుచర్ల వాసవి వనిత క్లబ్‌లకు వివిధ రంగాల్లో సేవలందించినందుకు గాను 6 అవార్డులు వచ్చిన విషయం విదితమే. వాసవి క ్లబ్ రీకాన్ డిస్కాన్‌లలో వాసవి జిల్లాలోని నేరేడుచర్ల వాసవి వనిత క్లబ్‌లకు అవార్డులులభించాయి. సేవా కార్యక్రమాలు నిర్వహించి అవార్డులు పొందడానికి సహకరించిన డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరీ రాచకొండ విజయలక్ష్మి, ఇంటర్‌నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గరిణె అరుణకుమారి, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కందిబండ వాసంతి, డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ రాచకొండ శ్రీనివాసరావుకు వాసవి వనితా క్లబ్ సభ్యులకు, ఆర్యవైశ్య సంఘం నాయకులకు, వాసవి వనిత క్లబ్ అధ ్యక్షులు కొత ్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలతలకు కృతజ ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో వనిత క్లబ్ ప్రధాన కార్యదర్శి పొలిశెట్టి సంధ్య, కోశాధికారి ఈగా భాగ్యలక్ష్మి, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి గజ్జ ల కోటేశ్వరరావు, కందిబండ శ్రీనివాసరావు, గోపాలకృష్ణ, నీలా రామూ ్మర్తి, గరిణె సతీష్, రాధిక, లకుమారపు సువర్ణ, చందా మాధవి, తదితరులు పాల్గొన్నారు. ఈ అవార్డులు పొందటం పట్ల స్థానిక వాసవి వనితాక్లబ్ సభ్యులు, పట్టణ, మండల ఆర్యవైశ్య సంఘం హర్షం వ్యక్తం చేశారు.

## వైభవంగా శివపార్వతులకు రుద్రాభిషేకములు

మేళ్ళచెరువు నవంబర్ 20 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస ్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో కార్తీ క తొలి సోమవారం స్వయంభు శివలింగమునకు, శివపార్వతులకు మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు, రుద్రహోమములు, పంచామృత అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, గుడిసేవలు, అన్నప్రసాద వితరణ, ప్రదోషకాల కార్తీకాభిషేకములు, దీపారాధనలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానికంగా ఉన్న అన్ని దేవాలయాల్లో అకాశ దీపోత్సవములు, కార్తీక దీప ఆరాధనలు, కారీ ్తక దామోదర అర్చనలు, అభిషేకములు ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, చైర్మన్ వర్రా వెంకటరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్ శర్మ, సురే ంద్రశర్మ, సుధాకర్‌శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసు దే వాచార్యులు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సి ంహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశాం



తిరుమలగిరి 20 ప్రభాతవార్త

తుంగతుర్తి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని అభివృద్ధిని చూసి ఓటేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని జలాల్‌పురం, అనంతారం, నందాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ముందు తుంగతుర్తి నియోజకవర్గం కష్టాలు, కారుణ్యాలు, కొట్లాటలతో పోలీస్ స్టేషన్ల చుట్టూ జైలు చుట్టూ తిరిగేవారని ప్రజలు ఆశీర్వదించి తనను గెలిపించిన తర్వాత ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తుంగతుర్తి ప్రాంతానికి ఆరు మండలాలకు తీసుకొచ్చామని 95 వేల ఎకరాలకు నీరు అందుతుందని చెప్పారు. పేదింటి ఆడబిడ్డకు కళ్యాణలక్ష్మి పథకం కింద రూ.లక్ష 16 వేలు అందిస్తున్నామని, రైతులకు పంట పెట్టుబడి కోసం సంవత్సరానికి రూ.10,000 ఎకరానికి అందిస్తున్నామని భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో ఎవరు అందించడం లేదని చెప్పారు. కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయినట్లయితే వికలాంగ వారీగా పింఛన్లు 5 వేల వరకు పెంచుతామని చెప్పారు. మూడోసారి ఆదరించి గెలిపించాలని కోరారు. మొదట ఆయా గ్రామాల ప్రజలు వీరతిలకం దిద్ది మహిళలు మంగళహారతులతో, బోనాలతో, కోలాటాలతో, డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మొండి చింత తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు లావుడ్య మహేష్‌తో పాటు గ్రామశాఖ అధ్యక్షుడు ధారావత్ రవి, వార్డుమెంబర్లు సైదమ్మ, బుజ్జి, నాయకులు పూల్‌సింగ్, గోపి, పింగ్య, కంద్య, సోమన్న, స్వామి, బీకోజి, జింతా వారితో పాటు 50 మంది నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, జడ్పిటిసి దూపటి అంజలి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రఘునందన్‌రెడ్డి, కార్యదర్శి తెడ్డు భాస్కర్, మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్‌కుమార్, సత్యం, శ్రీనివాస్, పున్నమ్మ, రంగమ్మ, మహేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

తుంగతుర్తి, నవంబర్ 20 ప్రభాతవార్త:

తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం తుంగతుర్తి మండలం మంచతండా,



దరావత్‌తండా, నక్క భిక్షంతండా, లకుపతితండా, తెల్లకాకులతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు దరావత్ శ్రీను, నవీన్, భాస్కర్, సంతోష్, శేఖర్, సుమన్, దేవా, నవీన్, చిరంజీవి, గణేష్, రమేష్, పూర్ణ, గిరిజన నాయకులు దేవు, లింగ, సోములు, సోమన్న, బిచ్య, వారితో పాటు పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై నేడు బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన వారిని డా.గాదరి కిషోర్‌కుమార్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

## గాదరి కిషోర్‌కుమార్ హ్యాట్రిక్ విజయం

జాజిరెడ్డిగూడెం 20 ప్రభాతవార్త

ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో తుంగతుర్తి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ హ్యాట్రిక్ విజయం ఖాయమని ఎంపిపి మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అడివెంల గ్రామంలో కారు గుర్తుకు ఓటు వేసి గాదరి కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చిర్రబోయిన వెంకన్న, రైతు కోఆర్డినేటర్ బంటు యాదగిరి, నాయకులు మారిపెద్ది అంజయ్య, రాములు, నిమ్మనగోటి బుచ్చిరాములు, పెనర వెంకన్న, మాదగాని అంజయ్య, మద్ది అంజయ్య, ప్రవీణ్, వార్డు సభ్యులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. బొల్లంపల్లిలో : మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ శ్రేణులు తుంగతుర్తి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే



అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దానం సుజాత యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షుడు గోసుల విజయ్‌కుమార్, నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక



నాగారం 20 ప్రభాతవార్త

నాగారం మండల కేంద్రానికి చెందిన దున్నపోతుల వెంకన్న-ముత్యాలు దంపతుల కుమారుడు దున్నపోతుల మణికుమార్ అండర్-17 క్రికెట్‌లో బౌలింగ్ విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిఈటి నవీన్‌కుమార్ మాట్లాడుతూ ఈ నెల 18న సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి రాష్ట్రస్థాయి క్రికెట్‌కు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. క్రమశిక్షణ కలిగిన విద్యార్థులకు తగిన సహాయ సహకారాలు అందించి శిక్షణ ఇస్తే మట్టిలో మాణిక్యంలాగా తయారవుతారని ఆయన కొనియాడారు. క్రీడలు మానసికోల్లాసాన్ని అందిస్తాయని ప్రతి ఒక్క విద్యార్థి తమలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పాటుపడాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్స వెంకన్న, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఫీ, బాల నరసింహ, సరిత తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



నాగారం 20 ప్రభాతవార్త

నాగారం కెనరా బ్యాంక్ సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంక్ ఎజిఎం శాంతికుమార్ అన్నారు. సోమవారం కెనరా బ్యాంక్ నూతన భవనంలోకి మార్చిన సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని రైతులకు ప్రజలకు కెనరా బ్యాంక్ సేవలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ డిఎంలు సంజీవ్‌కుమార్, అనంతగుప్తా, మేనేజర్ బాలాజీ, క్యాషియర్ ప్రవీణ్‌కుమార్, ఆఫీసర్లు బిచ్య, ప్రతీక్, సుబిన్, క్లర్క్ విజయ్, సిబ్బంది భార్గవ్, కిషోర్, రైతులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్ కేంద్రాలు, చెక్‌పోస్టులను పరిశీలించిన అబ్జర్వర్




తిరుమలగిరి 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఈదులపర్రె తండా సమీపంలో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్‌పోస్టును మున్సిపాల్టీ కేంద్రంలోని పలు పోలింగ్ బూత్‌లను జనరల్ అబ్జర్వర్ బాలకిషన్ ముండా సోమవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ రమణరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహమ్మద్, హెడ్ కానిస్టేబుల్ రమేష్, సురేష్, తానిషా, వీరన్న ఉన్నారు.

## కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

జాజిరెడ్డిగూడెం 20 ప్రభాతవార్త

ఎన్నికల్లో తుంగతుర్తి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ కోరారు. సోమవారం జాజిరెడ్డిగూడెంలో గడపగడప తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల సోమిరెడ్డి, గ్రామ సర్పంచ్ కుంభం ఉషారాణి నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు పున్న హరిప్రసాద్, కోటమర్తి మల్లయ్య, కుంభం నాగరాజు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ముమ్మరంగా బిఆర్ఎస్ ప్రచారం

నాగారం 20 ప్రభాతవార్త

నాగారం మండల కేంద్రంతో పాటు నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట, ఫణిగిరి, నరసింహులగూడెం గ్రామాల్లో సోమవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బిఆర్ఎస్ పార్టీ చేసిన పలు అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భర్తను గెలిపించాలని భార్య ప్రచారం

తిరుమలగిరి 20 ప్రభాతవార్త

తుంగతుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో తన భర్త గాదరి కిషోర్‌కుమార్‌ను మూడోసారి గెలిపించాలని ఆయన సతీమణి గాదరి కమల తిరుమలగిరి మున్సిపాల్టీలోని 15వ వార్డులో సోమవారం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధిని చూసి ఓటేయాలని ఇంటింటికి తిరిగి మహిళలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి, కౌన్సిలర్లు సరిత, ప్రియలత, శ్రీలత తదితరులు ఉన్నారు.



# కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలను నెరవేరుస్తుంది

**కాటారం, నవంబర్ 20, ప్రభాతవార్త**

కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుండి కర్ణాటక రాష్ట్ర ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నింటిని తూచ తప్పక ఇస్తుందని కర్ణాటక ఎమ్మెల్సీ నాగరాజు యాదవ్ అన్నారు. సోమవారం కాటారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారాలను చేపడుతుందని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ సర్కార్‌ను నమ్మే పరిస్థితిలో లేరని, ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టబోతున్నట్లు జోష్యం చెప్పారు. మంథని నియోజకవర్గంలో శ్రీధర్‌బాబును ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని, అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేలాగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో శ్రీధర్‌బాబు కీలక వ్యక్తిగా ఉంటారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుందని, అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీ పెట్టిన సంక్షేమ పథకాలను ఆదరిస్తు, ఆనందిస్తున్నారని అన్నారు. తెలంగాణలో ఎలాగైన మరోమారు ప్రజలు బోల్తా కొట్టించి అధికార పగ్గాలు చేపట్టేందుకు బిఆర్ఎస్ సర్కార్ బిజెపితో లోపాయికార ఒప్పందంతో కుమ్మక్కై కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారం చేపడుతుందన్నారు. ఇప్పటికే బిఆర్ఎస్ సర్కార్ తీరుపట్ల ప్రజల్లో విశ్వసనీయత లేదని రాష్ట్రంలో ఎక్కడా చూసిన కానీ ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెబుతారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కర్ణాటక ఫలితాలు పునరావృతం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. కేసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కట్టడాలను నిర్మించి లక్ష కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫేస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రజల్లో బలంగా నాటుకపోయాయని అన్నారు. కాంగ్రెస్ గెలుపు తథ్యం అని, ఎన్నికల తేదీ ఎప్పుడెప్పుడా అని తెలంగాణ ప్రజలు ఎదరుచూస్తున్నారని, బిఆర్ఎస్ సర్కార్ ఎన్ని కుయుక్తులు పన్నినా కానీ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అంతకముందు వారిని కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానింపజేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్



పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అంగోత్ సుగుణ, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, శంకరాంపల్లి, కొత్తపల్లి సర్పంచ్‌లు అంగజాల అశోక్ కుమార్, అజ్మీర రఘురాం నాయక్, కో-ఆప్షన్ మెంబర్ అజీజ్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు కొట్టె ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, పట్టణ అధ్యక్షుడు పసుల మొగిలి, మంత్రి బాపు, మంత్రి రాజు, మొగిలి రాజు, ఆకమిడి శ్రీనివాస్ రెడ్డి, మేడిపల్లి కిరణ్, మంత్రి నరేష్, సుందిళ్ల ప్రభుదాస్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# ఆదుకోండి మహాప్రభో..!

**- కిడ్నీ సంబంధిత వ్యాధితో నిరుపేద మహిళ**

**- దాతల సహాయార్థం ఎదురు చూపులు..**

**కాటారం (మహదేవపూర్), నవంబర్ 20, ప్రభాతవార్త**

పేద మహిళకు పెద్ద కష్టం వచ్చింది. కూలీనాలి చేసుకుంటే తప్పా గడవదు కుటుంబ పరిస్థితి. అలాంటిది ఒక్కసారిగా కిడ్నీ వ్యాధి సోకడంతో నరకయాతన అనుభవిస్తోంది. వివరాల్లోకి వెళితే.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన ముద్రకోళ రాజయ్య కుమార్తె.. గౌరక్కకు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. పూసల కులస్థురాలైన ఆమె కుల వృత్తిని నమ్ముకొని కుటుంబాన్ని వెల్లదీసుకుంటూ వస్తోంది. ఈక్రమంలో రెండు కిడ్నీలు దెబ్బతినగా మెరుగైన చికిత్స చేయించుకోవాలని వైద్యులు సూచించారు. వరంగల్‌లో తొలుత చికిత్స చేయించగా అయినప్పటికి మెరుగైన చికిత్సకు హైదరాబాద్ తీసుకెళ్లాలని వైద్యులు సూచి ంచారు. వైద్య ఖర్చులకు రూ. 10లక్షల పైచిలుకు ఖర్చు అవుతుందని వైద్యులు వెల్లడించారు. దీంతో దిక్కు తోచని స్థితిలో ఆ నిరుపేద కుటుంబానికి చెందిన కుటుంబీకులు ఆందోళన చెందుతున్నారు. ఎవరైనా దాతలు ముందుకొచ్చి ఆర్థిక సహాయం అందించాలని వేడుకుంటున్నారు.కాగా, ఆమె కుటుంబ, ఆరోగ్య పరిస్థితిని ఆలోచించి పూసల కులస్థులు ఐక్యంగా



ముందుకొచ్చారు. ఆ సంఘం రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లగా.. పూసల కమిటీ స్పందించి రూ. 10వేల ఆర్థిక సహాయం అందించారు. ఇంకా మనవతావాదులు, దాతలు పెద్ద మనస్సుతో తోచిన సహాయం చేయాలని బాధితురాలు గౌరక్క వేడుకుంటుంది. తనకు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారంటూ కన్నీటి పర్యంతమవుతోంది. సహాయం చేసిన వారికి ఏళ్ల వేళలా రుణ పడి ఉంటానని, సహాయం చేయాలనుకునే వారు 8790160174 అనే నెంబర్‌కు ఫోన్‌పే ద్వారా గానీ, గూగుల్ పే ద్వారా గానీ ఆర్థిక చేయూతనందించాలని వేడుకుంటుంది.

## ఓటర్లు ప్రలోభాలకు గురి కాకూడదు

**-స్వచ్ఛంధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**-కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**

**-జీలపల్లిలో ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసు అధికారులు**

**మహాముత్తారం, నవంబర్ 20, ప్రభాతవార్త**

ఎన్నికల వేళ ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వచ్ఛంధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం మహాముత్తారం మండలంలోని జీలపల్లి గ్రామంలో కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, మహాముత్తారం (అడవిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి ఆధ్వర్యంలో ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. రాజకీయ పార్టీల కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించి అనవసరంగా కేసుల పాలు కావద్దని హెచ్చరించారు. సిఐ పొన్నమనేని రంజిత్ రావు మాట్లాడుతూ..పిల్లలను మంచిగా చదివించాలని, ప్రజలు గుడుంబా వంటి దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలని హితబోధ చేశారు. సమావేశంలో పోలీసు అధికారులతో పాటు సివిల్ పోలీసులు, సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు పాల్గొన్నారు.



## పోలీంగ్ కేంద్రాలను పరిశీలించిన సెంట్రల్ అబ్జర్వర్

**-సింగంపల్లి, యత్నారం కేంద్రాల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి**

**-నేటి వరకు ఓటర్ స్లిప్‌ల పంపిణీని పూర్తి చేయాలి**

**మహాముత్తారం, నవంబర్ 20, ప్రభాతవార్త**



ఈనెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మహాముత్తారం మండల పరిధిలోని కనుకునూరు, రెడ్డిపల్లి, సింగంపల్లి, యత్నారం, నిమ్మగూడెం, యామన్‌పల్లి గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన పోలీంగ్ కేంద్రాలను సెంట్రల్ అబ్జర్వర్ శ్రీధర్ గౌడ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సింగంపల్లి, యత్నారం కేంద్రాల్లో చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, మిగతా కేంద్రాలు బాగున్నాయని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో నేటి వరకు ఓటర్ స్లిప్‌ల పంపిణీని పూర్తి చేయాలని బిఎల్ఓలను ఆదేశించారు. వారి వెంట యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, ఎస్ఐ సుధాకర్ దాసరి, పిఆర్ ఏఈ సురేష్, పంచాయతీ కార్యదర్శులు, బిఎల్ఓలు, గ్రామ పంచాయతీ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు మద్దతుగా గౌడ సంఘం నాయకులు


**మల్హర్‌రావు, నవంబర్ 20, ప్రభాతవార్త**



మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీకి మద్ధతుగా గౌడ సంఘం నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..గతంలో 10సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వంలో గౌడ జాతికి గౌడ కులానికి ఎలాంటి లాభం జరగలేదని, కేవలం చనిపోయిన తర్వాత వచ్చే నష్టపరిహారం గురించి మాత్రమే మాట్లాడే నాయకులు కులవృత్తి చేసుకునే ఎలాంటి పరికరాలు, వాహనాలు అందించకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తాడిచర్ల మండలకేంద్రంలో గౌడ కులస్థులకు 5ఎకరాల భూమిని మంజూరు చేయడం జరుగుతుందని, కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులను సమకూరుస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో అఖిల భారత గౌడ సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ మల్యాల రామచంద్ర గౌడ్, అఖిల భారత గౌడ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు భూషణవేణి రమేష్ గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మాచిడి రవితేజ గౌడ్, తాడిచన్ల గౌడ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి రాజు, కోట రాజయ్య, భూషణవేణి శ్రీనివాస్, వెలుగూరు వెంకటేషం, శ్రీరాముల రాములు, బొబ్బిలి సుమన్, బొబ్బిలి వెంకటేషం, తిర్రి సాగర్ పాల్గొన్నారు.

## జంగిలి శ్రీనివాస్‌కు ఘన సన్మానం

**మల్హర్‌రావు, నవంబర్ 20, ప్రభాతవార్త**



మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన జంగిలి శ్రీనివాస్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్‌గా ఎంపికైన సందర్భంగా ఎడ్లపల్లి ముదిరాజ్ మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ..తన ఎంపికకు సహకరించిన కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జనరల్ సెక్రటరీ అక్కినవేణి అశోక్, డైరెక్టర్‌లు క్షణమేని పేరయ్య, గడ్డం శంకరయ్య, సుంకరి సురేష్, ముదిరాజ్ కులపెద్దలు అక్కినవేని సుమన్, డాక్టర్ సమ్మయ్య, దెబ్బట నగేష్, అక్కినవేని మాంతయ్య, చనివేని లక్ష్మయ్య, ఇండ్ల మహేందర్, శివ సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో పలువురు చేరిక..

**-పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

**కాటారం, నవంబర్ 20, ప్రభాతవార్త**

కాటారం గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి శ్రీధర్‌బాబు పార్టీలోకి స్వాగతించారు. పార్టీలో చేరిన వారు బొమ్మన వెంకటస్వామి, డోలి వికాస్, బొడ్డు రామకృష్ణ, గంట కార్తీక్, గంట రగల్, జనగామ్ రాజయ్య, ఎండి ఆరీఫ్, పాగే నాగరాజులు చేరినట్లు ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, వీరాపూర్ సర్పంచ్ వేమునూరి రమేష్ రెడ్డి, సీనీయర్ కాంగ్రెస్ నాయకులు జియ్యారి ఐలయ్య, డోలి చంద్రయ్య, గంట బాపు, గడ్డం కొమురయ్య, చక్రపాణి, రాజబాబు, రాజశేఖర్, మల్లయ్య, రాజు, రూపేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే.. మళ్లీ చీకటి రోజులే

-55ఏళ్లు అధికారంలో ఉండి..అభివృద్ధి చేయలేని సన్నాసులు..ఒక్క చాన్స్ అంటూ వస్తున్నారు
-కాంగ్రెస్ మాయ మాటలకు మోసపోవద్దు..అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్‌కు పట్టం కట్టండి
-బిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కేటిఆర్



**మిర్యాలగూడ, నవంబర్ 20 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ఓటేస్తే..మళ్లీ కర్ఫ్యూలు, మతకల్లోలాలు, కరెంట్ లేని చీకటి రోజులు వస్తాయని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని నిర్వహించిన రోడ్‌షోలో మాట్లాడారు. పట్టణంలోని హనుమాన్ ప్లైఓవర్ బ్రిడ్జి నుండి సాగర్ రోడ్డు మీదుగా రాజీవ్‌చౌక్ వరకు సాగిన రోడ్‌షోలో వేలాదిగా భారాస శ్రేణులు తరలివచ్చి స్వాగతం పలికారు. రాజీవ్‌చౌక్ వద్ద కార్నర్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పక్షాలపై విరుచుపడ్డారు. 11సార్లు 55 ఏళ్ల కేంద్ర, రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే..ఏమి చేయలేని సన్నాసులు మరొక్క చాన్స్ ఇవ్వాలంటూ ప్రజలను మాయ మాటలతో మోసం చేసేందుకు ముందుకు వస్తున్నారని, ప్రజలు వారి మాయలో పడవద్దని, అభివృద్ధి కొనసాగాలంటూ మళ్లీ కెసిఅర్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని కోరారు. రైతుబంధు దుబారా అంటూ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తెలంగాణలో కరెంట్ సక్రమంగా ఉండద్దంటూ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు ప్రగాల్భాలు పలుకుతున్నారని, వారి దమ్ముకంటే మిర్యాలగూడ నియోజకవర్గంలో ఏ సబ్ స్టేషన్‌కైనా వెళ్లి తీగలు పట్టుకోవాలని సవాల్ చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు ఇటీవల ప్రకటించిన బిఅర్ఎస్ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న పలు పథకాలను వివరించారు. తెల్లరేషన్‌కార్డు ఉన్న వారందరికి 5లక్షల కెసిఅర్ భీమా, వయోజనులైన మహిళలందరికి సౌభాగ్యలక్ష్మి పథకం కింద నెలకు రూ.3వేల భృతి, 400లకే గ్యాస్ సిలిండర్, కౌలు రైతులకు రైతుభీమా, రైతుబంధు అందజేస్తామని హామీనిచ్చారు. కాంగ్రెస్ మాటలు నమ్మి అగమాగం కావద్దని, నియోజకవర్గ అభివృద్ధికి నిస్వార్థంగా సేవలందించే నల్లమోతు భాస్కర్‌రావును గెలిపించాలన్నారు. గాడిదకు



గడ్డిపెట్టి అవును పాలుపిండవద్దని, తనదైన శైలిలో కాంగ్రెస్ నాయకులకు చురకలు అంటించారు.

### భారీ మెజార్టీతో భాస్కర్‌రావును గెలిపించాలి:

మిర్యాలగూడ అభివృద్ధి కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కేటిఅర్ కోరారు. రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా 30వేల కోట్లతో యాదాద్రిథర్మల్‌పవర్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేసి 10వేల మందికి ప్రత్యక్ష, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ఘనత భాస్కర్‌రావుదేనన్నారు. 2014కు ముందు ఉన్న మిర్యాలగూడ అభివృద్ధి చెందిన ప్రస్తుత మిర్యాలగూడను పరిశీలించి విజ్ఞతతో ఓటు వేయాలని కోరారు. అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కు పత్రాలు అందిస్తామని, అర్హులైన పేదలందరికి తెల్లరేషన్‌కార్డులు మంజూరు చేస్తామన్నారు. బిఅర్ఎస్ అధ్వర్యంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే జిల్లాల ఏర్పాటు జరిగినట్లయితే మిర్యాలగూడను కూడా జిల్లా చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, తెలంగాణ ఉద్యమ నాయకుడు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, నల్లమోతు చైతన్య, జడ్‌పి కో-అప్షన్ సభ్యుడు మోసినఅలీ, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు తదితరులున్నారు.



## కరెంటు కావాలా? కాంగ్రెస్ కావాలా?

-ప్రజల పక్షాన నిలిచే ముఖ్యమంత్రి కేసిఆర్‌కే పట్టం కట్టండి
-బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**వలిగొండ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి కరెంటు కావాలా? కాంగ్రెస్ కావాలా? ఆగమాగం కాకుండా ఆలోచించి అభివృద్ధి పరిచే, ప్రజల పక్షానా నిలిచిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్‌కే పట్టం కట్టండని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా సోమవారం వలిగొండ పట్టణంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడిన తరువాత 9 సంవత్సరకాలంలో ఎంత అభివృద్ధి సాధించామో, ఎన్ని కరెంటు కష్టాలు ఉండేనో అర్థం చేసుకొని ఓటు వేయాలని అన్నారు. కాంగ్రెసోల్లు ఒక్కసారి అవకాశం ఇవ్వండని ప్రజలను వేడుకుంటున్నారు. కానీ 11 పర్యాయాలు 55 సంవత్సరాలు అవకాశమిస్తే ఏమిచేశారో నిరూపించాలని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అయిన తరువాత 2వేలు పెన్షన్ ఇచ్చి ఆదుకుంటున్నారని, అమ్మకు అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తానంటే ప్రజలు నమ్ముతారా అని అన్నారు. భువనగిరిలో పైళ్ల శేఖర్ రెడ్డిని మరోసారి గెలిపించాలని, ఇంత మంచి ఎమ్మెల్యే ఎవ్వరు లేరని అన్నారు. అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత ఎన్నికల్లో పైళ్ళ శేఖర్‌రెడ్డికి తక్కువ ఓటు వేశారని, గాడిదకు గడ్డి వేసి ఆవుకు పాలు పిండితే పాలు ఇస్తుందా అని, శేఖర్‌రెడ్డికి ఓటు వేస్తే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఇంటివద్దనే ఓటింగ్ సౌకర్యం

జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : 80 సంవత్సరములు పైబడిన, కదలేని స్థితిలో ఉన్న దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ద్వారా ఇంటి వద్దనే(హోం ఓటింగ్ సౌకర్యం) కల్పిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్.వి.కర్ణన్ తెలిపారు. హోం ఓటింగ్ ద్వారా ఓటు వినియోగించు కుంటున్న విధానంను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి. కర్ణన్, సాధారణ ఎన్నికల పరిశీలకులు అవినాష్ చంపావత్‌తో కలిసి ఎో వ ు ఎా ం ు ం పరిశీలించారు.నల్లగొండ పట్టణంలోని పెద్ద బండకాలనీలో హోమ్ ఓటింగ్ ద్వారా ఓటింగ్ నిర్వహిస్తున్న విధానం గురించి పోస్టల్ బ్యాలెట్ ను, వారి పేర్లను, గుర్తులను పరిశీలించారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ కనగల్ మండలం ఎస్.లింగోటం (శేరిలింగోటం) గ్రామంలో అంగవైకల్యంగల మట్టపల్లి వెంకటరమణ ఇంటివద్ద ఓటు వేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. అందులో భాగంగా హోం ఓటింగ్ విధానాన్ని పూర్తిగా వీడియోగ్రఫీ ద్వారా పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటింగ్ వేసే కంపార్ట్మెంట్‌వద్ద మాత్రం ఎలాంటి వీడియోగాని,ఫోటోలుగాని తీయరాదని గోప్యత పాటించాలన్నారు. ఈ విషయంలో ఎన్నికల సిబ్బంది జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ రిటర్నింగ్ అధికారి రవి, కనగల్ తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్కేప్ గేటు ఊడి వరద ప్రభావం

దెబ్బతిన్న 200ల ఎకరాల పంటలు





**మునగాల, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సాగర్ ఎడమ కాలువ 113వ కిలోమీటర్ వద్ద ఎస్కేప్ గేటు ఆదివారం రాత్రి ఊడిన సంఘటన చోటుచేసుకుంది. రైతులు తెలిపిన వివరాల ప్రకారం మరమ్మత్తులకు గురైన షెట్టర్ ఇటీవల కాలంలో పనులు చేపడుతున్నక్రమంలో ఒక్కసారిగా సాగర్ నీళ్ళు విడుదల చేయబడడంతో ఎస్కేప్ గేటు నీటి ప్రవాహానికి ఒక్కసారిగా ఊడిపోవడం జరిగింది. దీంతో తూము ద్వారా భారీ వరద ప్రవాహం వరి కోసే పంటలపై పడడంతో రైతులు దుఃఖ స్థావరంలో మునిగారు. స్థానిక రైతులు మునగాల మండల పరిధి చిలుకూరి మండలాల రైతులు 200 ఎకరాల పంట పొలాలు దెబ్బతిన్నాయని అన్నారు. ముఖ్యంగా మండలం కేంద్రంలోని 10 మంది రైతుల 70 ఎకరాల పొలం పూర్తిగా ఇబ్బందికి గురైందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అధికారులు సంఘటన స్థలానికి హుటాహుటిన వచ్చి నీటిని నిలుపుదల చేయడంతో పాటు నూతన గేటు తెప్పించి ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు చేపట్టడం జరిగింది. అప్పటికే మండల కేంద్రానికి చెందిన రైతులు సిరికొండ యాదగిరి, రాజేష్, శివరావు, వెంకటేశ్వర్లు, గురవయ్య, కృష్ణారెడ్డి, నర్సి రెడ్డి, అప్పిరెడ్డి, శ్రీనివాసరెడ్డిల సుమారు 70 ఎకరాల వరిపంట నష్టం వాటిల్లిందని అన్నారు. తీరా పంట పొలాల్లో ఖరీఫ్ కోతలు కోసే సమయంలో ఒక్కసారిగా షెట్టర్ కొట్టుకుపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన స్థలాన్ని ఎన్ఎస్‌పీ అధికారి సీ.రమేష్, సత్యనారాయణ, రఘు, తదితరులు హాజరై పనులు చేపట్టారు



